జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి | గురువారం 28 మే 2026 | సంపుటి : 16 | సంచిక : 303 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



# చెరువు శిఖాన్ని ఆక్రమించిన మైహోమ్ రామేశ్వర రావు సంస్థ..?

## మాదాపూర్ ఐటీ కారిడార్ లో కోట్ల రూపాయల విలువైన స్థలం కబ్జా చేసి కథలు అల్లిన వైనం

## స్వాధీనం చేసుకున్న హైడ్రా

**శేరిలింగంపల్లి,మే 27 (ప్రజాజ్యోతి):**
ఐటీ కారిడార్‌లోని మాధాపూర్‌లో చెరువును మాయం చేయాలనే కబ్జాదదారుల ప్రయత్నాలను హైడ్రా అడ్డుకుంది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం ఖానామెట్ విలేజ్ సర్వే నంబరు 7లో ఉన్న 6.05 ఎకరాల ఈదులకుంటను కబ్జాల చెర నుంచి విడిపించింది. శిల్పారామం ఎదురుగా ఉన్న తమ్మిడికుంట నిండితే వరద కాలువ ద్వారా ఈదుల కుంటకు నీరు చేరేది.ఆ కాలువను డైవర్ట్ చేయడంతో ఈదుల కుంటకు వరద నీరు చేరకుండా చేశారు.చెరువు రూపురేఖలు మార్చేసి.. హద్దులు చెరిపేసి... ఇక భవన నిర్మాణాలే ఆలస్యం అనుకున్న తరుణంలో స్థానికులు హైడ్రాను ఆశ్రయించారు.తమ్మిడికుంట - ఈదులకుంట- సున్నం చెరువులుగా గొలుసుకట్టుగా ఉన్న వాటిలో ఈదుల కుంట మాయమౌతోందని హైడ్రాకు ఫిర్యాదు చేశారు. దీనిపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌లో కూడా కేసు నమోదయ్యింది. స్థానికుల ఫిర్యాదులను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన హైడ్రాకు అక్కడ చెరువు ఆనవాళ్లు కనిపించాయి. గ్రామ, రెవెన్యూ రికార్డుల మేరకు 6.05 ఎకరాల చెరువున్నట్టు నిర్ధారించుకుంది. ఇదే విషయాన్ని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ శాటిలైట్ చిత్రాలు కూడా నిర్ధారించాయి. దీంతో మంగళవారం చెరువు హద్దులు నిర్ధారించి ఫెన్సింగ్ వేసింది. 6.05 ఎకరాల ఈదులకుంటకు తోడు.. ఆ పక్కనే సర్వే నంబరు 11/37లో ఉన్న 5.16 ఎకరాల ప్రభుత్వ భూమిని కూడా హైడ్రా కాపాడింది. మొత్తం 11.21 ఎకరాల భూమిని కాపాడినట్టు అయ్యింది. ఇలా మొత్తం మాధాపూర్‌లోనే దాదాపు రూ. 1800 కోట్ల విలువైన భూమిని హైడ్రా మంగళవారం కాపాడింది. ఈ భూమి చుట్టూ హద్దులు నిర్ధారించి ఫెన్సింగ్ వేస్తోంది




# కూకట్‌పల్లి డిపోకు 60 ఎలక్ట్రిక్ బస్సులు

**మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా ఘన ప్రారంభం**

**ప్రజా రవాణాలో కొత్త అధ్యాయం.. కాలుష్య రహిత నగర దిశగా కీలక అడుగు**

**కూకట్‌పల్లి, మే 27 (ప్రజా జ్యోతి) :**



హైదరాబాద్ నగర ప్రజా రవాణా వ్యవస్థను మరింత ఆధునికంగా, పర్యావరణ హితంగా తీర్చిదిద్దే దిశగా కూకట్‌పల్లి డిపోకు 60 నూతన ఎలక్ట్రిక్ బస్సులను కేటాయిస్తూ ఘన ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్, మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరి, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆర్టీసీ వ్యవస్థలో పలు కీలక సంస్కరణలు చేపట్టినట్లు తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో ఇప్పటికే 545 ఎలక్ట్రిక్ బస్సులు సేవలందిస్తున్నాయని, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా మరో 2,200 ఈవీ బస్సులను ప్రవేశపెట్టేందుకు చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. హైదరాబాద్ నగర పరిధిలో కొత్త కాలనీలు వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో ప్రజా రవాణా వ్యవస్థను కూడా అదే స్థాయిలో విస్తరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రజలకు సౌకర్యవంతమైన, కాలుష్య రహిత, ఆధునిక రవాణా సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఆర్టీసీ కార్మికుల సంక్షేమం విషయంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తోందని బండి రమేష్ తెలిపారు. త్వరలోనే పెండింగ్ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా వారి ఆర్థిక భారం తగ్గిందని, కొత్త బస్సుల కొనుగోలు ద్వారా మహిళలను ప్రజా రవాణా వ్యవస్థలో భాగస్వాములుగా నిలబెట్టామని పేర్కొన్నారు. మహిళల భద్రత, సౌకర్యం, భాగస్వామ్యం పెంపు కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. కూకట్‌పల్లి డిపో విస్తరణలో భాగంగా ఐదు ఎకరాల స్థలంలో కొత్త డిపో ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. భవిష్యత్తులో మరిన్ని ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకువచ్చి కూకట్‌పల్లి ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో కాలుష్య రహిత ప్రజా రవాణా కేంద్రంగా మార్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈవీ బస్సుల ప్రారంభంతో కూకట్‌పల్లి ప్రాంత ప్రజలకు మరింత సౌకర్యవంతమైన, సురక్షితమైన, పర్యావరణ హితమైన ప్రయాణ సేవలు అందుబాటులోకి రానున్నాయని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నర్కుడ అమ్మపల్లి దేవాలయంలో చోరీ

**దేవాలయ తాళాలు పగలగొట్టి,చిన్న హుండి ఎత్తుకెళ్లిన దుండగులు**



**దేవాలయం బయట హుండి లభ్యం**

**హుండి పగలగొట్టి అందులో ఉన్న నగదు చోరీ**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 27 (ప్రజా జ్యోతి)**
ఎంతో పురాతనమైన పవిత్రమైన దేవాలయం తాళాలు పగలగొట్టి అందులో ఉన్న చిన్న హుండిని ఎత్తుకెళ్లిన ఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్కుడలోన్న అమ్మపల్లి దేవాలయంలో చోటు చేసుకుంది.
శంషాబాద్ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం నర్కుడ గ్రామ పంచాయతీ పరిధిలోని అమ్మపల్లి శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించే ప్రధాన పూజారి సత్యనారాయణమూర్తి మంగళవారం ఆలయంలో పూజలు నిర్వహించి రాత్రి 7 గంటల సమయంలో దేవాలయానికి తాళాలు వేసి ఇంటికి వెళ్లారు బుధవారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో దేవాలయానికి పూజలు చేసేందుకు వచ్చి చూడగా ఆలయానికి సంబంధించిన రెండు తాళాలు పగలగొట్టి ఉండడంతో దేవాలయానికి సెక్యూరిటీగా ఉన్న రాజు తో కలిసి వారిని చూడగా అక్కడ ఉన్న ఒక చిన్న హుండి కనిపించకుండా పోయినట్లు గుర్తించారు. అనంతరం ఆలయం బయట చుట్టుపక్కల ప్రాంతంలో ఎతకడంతో ఆ చిన్న హుండి పగిలిపోయి నా స్థితిలో ఖాళీగా పడి ఉండడాన్ని, అందులో ఉన్న నగదు కూడా ఎత్తుకెళ్లినట్టు గుర్తించారు. మా హుండీలో సుమారు 5000 వేల వరకు నగదు ఉంటున్నట్లు తెలిపారు దీంతో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఆలయ ప్రాణాన్ని పగలగొట్టి ఆలయంలో ప్రవేశించి దేవాలయంలో ఉన్న చిన్న హుండీని ఎత్తుకెళ్లినట్లు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు శంషాబాద్ సిఐ నరేందర్ రెడ్డి తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను మరియు ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి



**మోమిన్ పెట్ మే 27 (ప్రజా జ్యోతి):** తెలంగాణ ఉద్యమ కారులు మరియు మర్పల్లి మాజీ ~వీజ డైరెక్టర్ మొరంగపల్లి కృష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.. అయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలం మరియు గౌరవ భృతిని ఇస్తామని ఉద్యమకారులకు హామీ ఇచ్చి రెండున్నర సంవత్సరాలైనా వారి ఊసే ఎత్తడం లేదని అదేవిధంగా రైతులకు రైతు భరోసా రెండున్నర సంవత్సరాలలో రెండే సార్లు ఇచ్చి అదికూడా అందరికి ఇవ్వ లేదు రుణ మాఫీ కూడా సరిగ్గా చేయపోగా పండించిన పంటను కొనుకోకుండా రైతులను ఇబ్బందులకు గురించేస్తుందని అయన మండిపడ్డారు.ఇప్పటికైనా వారి ఇచ్చిన ఆరు గ్యారెంటీలను నెరవేర్చి మాట నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు.లేని పక్షంలో వచ్చే జెడ్పిటిసి ఎంపీటీసీ ఎలక్షన్ లలో కాంగ్రెస్ పార్టీకి రైతులు, యువకులు, మేధావులు ప్రజలందరూ తగిన గుణపాఠం చెప్తారని వారు అన్నారు..

## లక్నాపూర్ ప్రాజెక్టుకు టూరిజం హబ్ రూపం..

– 4 కోట్లతో అభివృద్ధి పనులు -- ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి





**పరిగి, మే 27 (ప్రజాజ్యోతి):** పరిగి మండల పరిధిలోని లక్నాపూర్ ప్రాజెక్టును ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయనున్నట్లు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి తెలిపారు. బుధవారం టూరిజం శాఖ అధికారులతో కలిసి లక్నాపూర్ ప్రాజెక్టు ప్రాంతాన్ని ఆయన సందర్శించి అభివృద్ధి అవకాశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో లక్నాపూర్ ప్రాజెక్టు అభివృద్ధికి రూ.4 కోట్ల నిధులు మంజూరు చేయించుకున్నామని చెప్పారు. టూరిజం శాఖ అధికారులు ప్రాజెక్టు పరిసర ప్రాంతాలను పరిశీలించి అవసరమైన సౌకర్యాలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై అధ్యయనం నిర్వహించారని వెల్లడించారు. 2014లో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మినీ ట్యాంక్ బండ్ నిర్మాణానికి నిధులు తీసుకొచ్చినట్లు గుర్తుచేసిన ఆయన, రూ.1 కోట్ల వ్యయంతో ఆరు బోట్లు మంజూరు చేయించామని, త్వరలో మరో ఏడు బోట్లు కూడా అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. పరిగిని టూరిజం సెంటర్‌గా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు చేపడుతోందని ఎమ్మెల్యే తెలిపారు. రూ.50 వేల కోట్ల వ్యయంతో రీజినల్ రింగ్ రోడ్, నేషనల్ హైవే, రైల్వే లైన్ వంటి భారీ ప్రాజెక్టులు వస్తున్నాయని చెప్పారు. జాఫర్‌పల్లి సమీపంలో 140 ఎకరాల్లో ఎకో అర్బన్ పార్క్ పనులు, రూ.6 వేల కోట్లతో రేడియల్ రోడ్డు, రూ.3 వేల కోట్లతో నేవీ రాడార్ స్టేషన్ పనులు కొనసాగుతున్నాయని వివరించారు.

## బక్రీద్ సందర్భంగా కట్టుదిట్టమైన భద్రత

– ప్రజలు పోలీసులకు సహకరించాలి

– ఎస్పీ స్నేహ మెహ్రా




**వికారాబాద్ ప్రతినిధి, మే 27 (ప్రజా జ్యోతి):** బక్రీద్ (ఈద్–ఉల్–అజ్హా) పండుగను పురస్కరించుకుని వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, జిల్లాలోని ముస్లిం సోదరులకు, వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పండుగ సందర్భంగా ప్రార్థనలు ప్రశాంతంగా, సజావుగా జరిగేందుకు జిల్లాలోని ఈద్గాలు, మసీదుల వద్ద తగిన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు గమనించినా, లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే సమాచారం తెలిసినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. అవసరమైతే డయల్ 100కు కాల్ చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జిల్లాలో శాంతి, భద్రత కాపాడటంలో ప్రజల సహకారం ఎంతో అవసరమని ఎస్పీ స్నేహ మెహ్రా స్పష్టం చేశారు.

## పని ప్రదేశాల్లో మహిళల రక్షణపై అవగాహన కార్యక్రమం



**వికారాబాద్ ప్రతినిధి, మే 27( ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా వికారాబాద్ మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ, నిషేధం పరిష్కార చట్టం (పూర్వాం పోష్ యాక్ట్ –2013) పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా సంక్షేమ అధికారిణి బి. కృష్ణవేణి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు ఉంటాయని తెలిపారు. బాధితులు 90 రోజుల్లో ఇంటర్నల్ కమిటీ లేదా షీబాక్స్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. ప్రతి సంస్థలో అంతర్గత ఫిర్యాదుల కమిటీ (ఐసిసి) ఏర్పాటు తప్పనిసరి అని పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి మాట్లాడుతూ, మహిళలకు భద్రతతో కూడిన పని వాతావరణం కల్పించడం అత్యంత అవసరమని అన్నారు. మెప్మా కోఆర్డినేటర్ షాపింగ్ మాల్స్ వంటి ప్రైవేట్ ప్రదేశాల్లో కూడా లోకల్ కంప్లయింట్ కమిటీ అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది ప్రైవేట్ సంస్థల మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.



# 11 రోజుకు చేరిన వివో ఏల సమ్మె

– సమస్య పరిష్కారం అయ్యే వరకు ఈ పోరాటం ప్రభుత్వంపై ఉధృతం చేస్తాం

– సిఐటియు వికారాబాద్ జిల్లా కార్యదర్శి కే శ్రీనివాస్





**బషీరాబాద్ మే 27 ప్రజా జ్యోతి :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఐకెపి వివో ఏలకు ఇచ్చిన హామీలు అమలు అయ్యే వరకు సమ్మె పోరాటం ఆగదు అని సిఐటియు వికారాబాద్ జిల్లా కార్యదర్శి కేశ్రీనివాస్ డిమాండ్ చేశారు. బషీరాబాద్ మండల కేంద్రంలోని వివో ఏలు నిర్వహిస్తున్న సమ్మెలో భాగంగా నిరసన కార్యక్రమకి సంపూర్ణ మద్దతు తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఐకెపి విఓఎలకు 20000 వేతనం ఇస్తామని,అర్హులైన విఓఏ లకు సీసీ లుగా పదోన్నతులు కల్పిస్తామని, అదనపు పని భారాలు తగ్గిస్తామని తదితర అనేక హామీలు ఇచ్చిందని తెలిపారు.కానీ ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకపోగ,జాబ్ చార్ట్ లో లేని పనులు చేయిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమ్మె నిర్వహించి తొమ్మిదవ రోజు చేరిన ప్రభుత్వం ఏమి వినబడనట్లు వ్యవహరిస్తుందని విమర్శించారు.

తెలంగాణ ఐకెపి వివోఏ ఉద్యోగుల సంఘం(సిఐటియు అనుబంధం)ప్రభుత్వం తమ యూనియన్ నాయకత్వంలో చేసిన దశల వారి పోరాటాల ఫలితంగా అనేక హామీలు ఇచ్చిందని అన్నారు.ఇప్పటికే 78 రకాల పనులు, 14 రకాల యాప్ లతో వెట్టి చాకిరీ చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. జూన్ రెండు లోపు తమకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే దీర్ఘకాల ఉద్యమానికి సిద్ధమవుతామని, చెప్పిన ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం విడ్డురంగా ఉన్నదని, వెంటనే జఖీు సమస్య పరిష్కారం చేయలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన ఉధృతం చేస్తామని ప్రభుత్వన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బషీరాబాద్ మండల అధ్యక్షులు ఈ నర్సింలు గౌడ్, బుగోజి, సాయిలు, వెంకటేష్, రేణుక, కవిత, చిత్ర, రాధిక, మౌనిక, భాగ్యమ్మ, జయమ్మ, వివిధ గ్రామాల నుంచి వివోలు తదితరులు పాల్గొన్నారు.

## తడిసి మొలకెత్తిన వడ్లు... రోడ్డుపై నాట్లుగా రైతుల ఆవేదన

– కొనుగోలు కేంద్రాలలో వడ్ల కుప్పల మీద వర్షపు నీరు ప్రవహిస్తుంది

– ప్రభుత్వం చెప్పే దానికి చేసే దానికి పొంతన లేదు

– మాజీ ఎమ్మెల్యే డా.మెతుకు ఆనంద్







**వికారాబాద్ ప్రతినిధి, మే 27(ప్రజా జ్యోతి):** అకాల వర్షాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న దుస్థితి వికారాబాద్ నియోజకవర్గంలో బయటపడింది. ధారూర్ మండలం గట్టేపల్లి గ్రామంలో కొనసాగుతున్న వరి కొనుగోలు కేంద్రాన్ని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ బీఆర్ఎస్ బృందంతో కలిసి సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. రాత్రికి రాత్రే కురిసిన వర్షం వల్ల కొనుగోలు కేంద్రంలో ఉన్న వడ్లు పూర్తిగా తడిసి మొలకెత్తిన పరిస్థితి ఏర్పడింది. నెల రోజుల క్రితం రైతులు తీసుకొచ్చిన ధాన్యం ఇప్పటికీ కొనుగోలు కాకపోవడంతో, వడ్ల కుప్పల మీదుగా వర్షపు నీరు ప్రవహిస్తూ తీవ్ర నష్టం కలిగిస్తోంది. రవాణా లారీలు అందుబాటులో లేకపోవడం వల్ల కొనుగోలు ప్రక్రియ మరింత ఆలస్యం అవుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వం 80 శాతం కొనుగోలు పూర్తయిందని ప్రకటిస్తున్నప్పటికీ, క్షేత్ర స్థాయి వాస్తవాలు భిన్నంగా ఉన్నాయని మాజీ ఎమ్మెల్యే విమర్శించారు. ధారూర్ మండల కేంద్రంలో మక్కల కొనుగోలు కేంద్రం కూడా ఇదే పరిస్థితిని ఎదుర్కొంటోంది. జొన్నల కోసం కేంద్రం ప్రారంభించినప్పటికీ ఇప్పటివరకు ఒక్క గింజ కూడా కొనుగోలు చేయలేదని రైతులు ఆరోపిస్తున్నారు. తరిగోపుల గ్రామంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించినా, కొనుగోలు ప్రక్రియ ఇంకా మొదలుకాలేదు. నాగారం, మోమిన్ కలాన్ గ్రామాల్లో వడ్లు వర్షానికి తడిసి నష్టపోయినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ మెతుకు ఆనంద్ అడిషనల్ కలెక్టర్, డీసిఓ, సివిల్ సప్లై అధికారులతో మాట్లాడి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల కష్టాలను దృష్టిలో పెట్టుకొని స్పీకర్ స్వయంగా గట్టేపల్లి, ధారూర్, నాగారం, మోమిన్ కలాన్, తరిగోపుల గ్రామాలను సందర్శించి సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు. రైతులు పండించిన పంట కళ్లముందే నాశనం అవుతుండటంతో వారి ఆవేదన వ్యక్తమవుతోంది. తక్షణ చర్యలు తీసుకోకపోతే పరిస్థితి మరింత దిగజారే అవకాశం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

## ప్రతిభను అభివృద్ధి చేయటమే లక్ష్యంగా ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా

– అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న నారెడ్కో తెలంగాణ




**శేరిలింగంపల్లి, మే 27 (ప్రజాజ్యోతి):** నిర్మాణ, మౌలిక సదుపాయాల రంగాలకు అవసరమైన ప్రతిభావంతులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా, నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ తెలంగాణ (నారెడ్కో తెలంగాణ),ఇంజనీరింగ్ నిపుణుల కోసం నిరంతర విద్య, సామర్థ్య పెంపుపై దృష్టి సారించిన ఒక ప్రముఖ విద్యా సంస్థ అయిన ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఈఎస్ సిఐ)తో ఒక అవగాహన ఒప్పందం (ఎంఓయు) చేసుకుంది.వేగవంతమైన మౌలిక సదుపాయాల విస్తరణ,పెరుగుతున్న పెట్టుబడులు,దీర్ఘకాలిక పట్టణ ప్రణాళికల ద్వారా ప్రపంచ స్థాయిలో పోటీపడగల నగర కేంద్రంగా హైదరాబాద్ అభివృద్ధి చెందుతున్న తరుణంలో, నైపుణ్యం కలిగిన, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న శ్రామిక శక్తి అవసరం అత్యంత కీలకంగా మారింది. ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా శిక్షణ పొందిన నిపుణులను తీర్చిద్దిదడం ద్వారా నగరం యొక్క అభివృద్ధికి మద్దతు ఇవ్వాలనే నారెడ్కో తెలంగాణ నిబద్ధతను ఈ భాగస్వామ్యం ప్రతిబింబిస్తుంది.ఈ సందర్భంగా నారెడ్కో తెలంగాణ అధ్యక్షులు కొప్పుల శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ... మౌలిక సదుపాయాలు, రియల్ ఎస్టేట్,పట్టణాభివృద్ధి రంగాలలో ప్రపంచ ప్రమాణాలతో కూడిన నగరంగా హైదరాబాద్ ఎదుగుతూ ఒక కీలకమైన వృద్ధి దశాబ్దంలోకి అడుగుపెడుతోంది.ఈఎస్‌సీఐతో ఈ భాగస్వామ్యం ద్వారా,సాంకేతికంగా నైపుణ్యం కలిగినవారే కాకుండా,నిర్మాణం,ప్రాజెక్ట్ నిర్వహణలో అంతర్జాతీయ ప్రమాణాలను అందుకోగల సామర్థ్యం ఉన్న కొత్త తరం నిపుణులను తీర్చిదిద్దాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము.ఈ కార్యక్రమం మన నిర్మిత పర్యావరణం యొక్క దీర్ఘకాలిక స్థిరత్వం నాణ్యతపై చేసే ఒక పెట్టుబడి అని అన్నారు.

డాక్టర్ జి. రామేశ్వర రావు మాట్లాడుతూ.. ఈఎస్‌సీఐ వద్ద, నిర్మాణాత్మక అభ్యాసం, పరిశ్రమకు సంబంధించిన కార్యక్రమాల ద్వారా సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించడంపైనే మా లక్ష్యం ఎల్లప్పుడూ ఉంది.నారెడ్కో తెలంగాణతో మా భాగస్వామ్యం రియల్ ఎస్టేట్,నిర్మాణ రంగాల మారుతున్న అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక కోర్సులను రూపొందించి,అందించడానికి మాకు వీలు కల్పిస్తుంది.తద్వారా భారతదేశ శ్రామిక శక్తి ప్రపంచవ్యాప్తంగా పోటీతత్వంతో ఉండేలా చూస్తుంది అని అన్నారు.ఈ భాగస్వామ్యం, రియల్ ఎస్టేట్ రంగంలో నైపుణ్యాభివృద్ధిని సంస్థాగతం చేసే దిశగా ఒక ముఖ్యమైన ముందడుగు. ఒక ప్రముఖ ప్రపంచ నగరంగా హైదరాబాద్ యొక్క దీర్ఘకాలిక వృద్ధి పథానికి అనుగుణంగా ప్రతిభావంతుల సృష్టిని ఇది సమలేఖనం చేస్తుంది. నగరం పెట్టుబడులను ఆకర్షిస్తూ, మౌలిక సదుపాయాలను విస్తరిస్తున్న తరుణంలో, ఈ వృద్ధిని కొనసాగించడానికి, అలాగే రియల్ ఎస్టేట్ , పట్టణ ఆవిష్కరణలకు హైదరాబాద్‌ను ఒక ప్రాధాన్య గమ్యస్థానంగా బలోపేతం చేయడానికి మానవ వనరుల అభివృద్ధి కీలకమని నారెడ్కో తెలంగాణ విశ్వసిస్తోంది.

## రామంతాపూర్ పెద్ద చెరువు రూ.19 కోట్లతో హైడ్రా అభివృద్ధి

– రూ.16 కోట్లతో వేగంగా సాగుతున్న ఎస్ ఎన్ డి పి పనులు

– హైడ్రా అధికారులతో కలిసి చెరువును పరిశీలించిన పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, మే 27, ప్రజా జ్యోతి :** ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి బుధవారం హైడ్రా అధికారులతో కలిసి రామంతాపూర్ పెద్ద చెరువును పరిశీలించారు, పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ "సీఎం శ్రీ రేవంత్ రెడ్డి సహకారంతో ఉప్పల్ నియోజక వర్గంలోని చెరువులను రూ.150 కోట్లతో అభివృద్ధి చేస్తున్నాం. రామంతాపూర్ పెద్ద చెరువును హైడ్రా ద్వారా రూ.19 కోట్లతో సుందరీకరిస్తున్నాం. వాకింగ్ ట్రాక్, లైటింగ్, గ్రీనరీతో మినీ ట్యాంక్ బండ్‌గా మారుస్తాం."

నాడు కాలనీలను ముంచిన బీఆర్ఎస్ పాలకులు "గత బీఆర్ఎస్ పాలనలో హబ్సిగూడ ప్రాంతంలోని సెంట్ జోసెఫ్ స్కూల్, రవీంద్ర నగర్ కాలనీ, సాయిచిత్ర నగర్, మహేశ్వరి నగర్ తదితర ప్రాంతాలు ముంపునకు గురయ్యాయి. ఈ కాలనీలలో ప్రజలు, నాటి ప్రజా ప్రతినిధులు పడవలు వేసుకొని తిరిగారు. కానీ, ఈ సమస్య పరిష్కారం కోసం ఎలాంటి ప్రయత్నం చేయలేదు, కానీ సీఎం రేవంత్ రెడ్డి ఈ సమస్య పరిష్కారం కోసం ఉస్మానియా యూనివర్సిటీ నుంచి వచ్చే వరద తరలించేందుకు రూ.16 కోట్ల నిధులతో ఎస్ ఎన్ డి పి పనులను చేపట్టారు. పనులు వేగంగా సాగుతున్నాయి. ఇక కాలనీలు మునిగే పరిస్థితి రాదు" అని స్పష్టం చేశారు.ఏ ఒక్క నిర్మాణని కూడా కూల్చేయమని పరమేశ్వర్ రెడ్డి బరోసా స్థానికంగా గుడిసెలు వేసుకొని నివసిస్తున్న పేదలకు కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చెరువు సుందరీకరణ పనులు చేపడతామని బరోసా ఇచ్చారు చెరువు చుట్టూ నిర్మాణాలను ఏటి పరిస్థితిలో కూల్చబోమని గుడిసెలో నివసిస్తున్న వారికి ఇందిరమ్మ ఇళ్ల కేటాయిస్తామని హామీ ఇచ్చారు,మాటలు కాదు.. చేతలు రేవంతన్న పాలనలో శాశ్వత పరిష్కారం అని అన్నారు కార్యక్రమంలో మహేశ్వరీ నగర్,సాయి చిత్ర నగర్, రవీంద్ర నగర్ కాలనీ వాసులు.అరవింద్ రెడ్డి,బాల్ రెడ్డి,కొండల్ రెడ్డి,దామోదర్ రెడ్డి మల్లా రెడ్డి,శ్రీధర్ రెడ్డి,అజిత్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ ఫ్లోర్ లీడర్ కంది ఆగి రెడ్డి కంది శ్రవణ్ రెడ్డి,డీసీసీ ఉపాధ్యక్షులు బొప్పనపల్లి సుధాకర్ రెడ్డి,హబ్సీగూడ డివిజన్ అధ్యక్షులు గన్నారం విజయ్ కుమార్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు గణేష్ నాయక్ చింతల బాబురావు,లక్ష్మా రెడ్డి, కిషన్ నాయక్, రాజు నాయక్, మురళీ ముదిరాజ్, గుండు రాజన్న, మాలు నాయక్, ధర్మ రాజు, లక్ష్మీ నారాయణ, వాసు నాయక్, సుమన్ నాయక్, షబ్బీర్,రామంతాపూర్ డివిజన్లకు చెందిన కాంగ్రెస్ నాయకులు జలీల్ పాషా, ఉపేందర్ రెడ్డి, రాజీ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, గరిక సుధాకర్,పూస స్వన్న,భాస్కర్ గంగ పుత్ర,బాలయ్య బాబు, బుక్కా సురేష్,కార్పే శంకర్, కార్పే పవన్,ముత్యాల బాబు,,ముత్యాల జంగయ్య షాగా శ్రీధర్, సందీప్, భాస్కర్ సతీష్ గౌడ్, కృష్ణ,సీమ కండ్ల జంగయ్య,బుల్లెట్ అశోక్,మిట్టు గౌడ్,సతి రెడ్డి, అలీమ్ రాములు సుధాకర్, డేవిడ్,కాశమల్ల శంకర్,జి.స్వామి, కె.స్వామి గౌతమ్,రామకృష్ణ,విజయ్,చోటా, రాజు, సలీమ్, అంబిక, రవి పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, హైడ్రా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన డీజీపీని కలిసిన సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ప్రతినిధులు





– పోలీస్ స్టేషన్లలో ఆర్టీఐ చట్టం సమర్థ అమలుకు విజ్ఞప్తి

**ఉప్పల్, మే 27 ( ప్రజా జ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర నూతన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా బాధ్యతలు స్వీకరించిన సి.వి ఆనంద్ ను సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పుష్పగుచ్ఛంతో సన్మానించారు. కమిటీ జాతీయ చైర్మన్ చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్రంలోని అన్ని పోలీస్ స్టేషన్లలో సమాచార హక్కు చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. పోలీస్ శాఖలో ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమాచార హక్కు దరఖాస్తుల పరిష్కారంలో ఎదురవుతున్న సమస్యలు, పోలీస్ స్టేషన్లలో అవగాహన పెంపు అంశాలపై కూడా చర్చించారు. డీజీపీ సి.వి ఆనంద్ కమిటీ ప్రతినిధుల సూచనలను సానుకూలంగా స్వీకరించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.
ఈ సమావేశంలో మల్లం వెంకటేశం, తోట శ్రీనివాస్, ప్రకాష్ పటేల్, అజయ్ కుమార్, అరవింద స్వామి, బోగం విష్ణు, గుడ్డేటి ప్రవీణ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# త్యాగానికి మారు పేరు రమాబాయ్ అంబేద్కర్...కర్క శివశంకర్

**బాలానగర్, మే 27 (ప్రజా జ్యోతి) :** గ్రేటర్ హైదరాబాద్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజనసంగం (ఏ.ఐ.ఏ.వై యస్)అధ్యక్షులు కర్కనాగరాజు ఆధ్వర్యంలో మాత రమాబాయ్ అంబేద్కర్ 91వ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. మూసాపేట్ గూడ్సషెడ్ రోడ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అమరజ్యోతి అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కర్కశివశంకర్ విచ్చేసి రమబాయ్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కర్క నాగరాజు మాట్లాడుతూ మాత రమబాయ్ అంబేద్కర్ అంటే ఒక త్యాగం, ఒక పోరాటం ప్రతి మగాడి విజయం వెనకాల ఒక మహిళా ఉంటుంది అనేదానికి రమబాయ్ జీవితమే ఉదాహరణ. చిన్న తనంలోనే అంబేద్కర్ ను బొంబాయి ఫిష్ మార్కెట్ లో వివాహం చేసుకొనే సమయానికి ఆమే వయస్సు తొమ్మిది సంవత్సరాలు ఉన్నత చదువుల కోసం బాబాసాహెబ్ అంబేద్కర్ బరోడా మహారాజు సహకారంతో లండన్ కు వెళ్ళినప్పుడు ఇంటి భాధ్యత తీసుకొని పిడుకలు అమ్మి కుటుంబంతో బాటు వచ్చిన డబ్బులు అంబేద్కర్ చదువులకు పంపేదని, రమబాయ్ కి పుట్టిన ఐదు మంది సంతానంలో నలుగురు పిల్లల మందులకు డబ్బులు లేక



చిన్నతనంలోనే అనారోగ్యంతో మరణిస్తే ఏమాత్రం అధైర్యం పడక బడుగు, బలహీనవర్గాల ప్రజల కోసం, హక్కుల కోసం తమ కుటుంబాన్ని త్యాగం చేసిన గొప్ప త్యాగమూర్తి రమబాయ్ అంబేద్కర్ అని వారు తెలిపారు. తన కొడుకు చనిపోయినప్పుడు బాబాసాహెబ్ చేతిలో చిల్లిగవ్వ లేని పరిస్థితి చూస్తూ తన కొంగును చింపి కొడుకు శవం మీద కప్పి ,తమ పరిస్థితిని ఎదుటివారికి చూపించకుండా జాగ్రత్త పడిన విషయం తెలిస్తే బాబాసాహెబ్ కోసం ఆమె పడిన ఆవేదన ఇట్టే అర్థం అవుతుంది. ఆమె జీవిత కాల కష్టమే ఈ రోజున రాజ్యాంగం ద్వారా అనుభవిస్తున్నారని అనడంలో సందేహం లెదు. చివరికి ఈ పోరాటం లో అలిసి జబ్బుపడి చివరగా 1935 మే 27వ తేదీన విషజ్వరంతో మరణించింది. చనిపోయే సమయానికి ఆమె వయస్సు 35 సంవత్సరాలు అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అమరజ్యోతి అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కర్కడాకయ్య, ఓబీసీ రాష్ట్ర నాయకులు భాశెట్టి నర్సింగరావు, ప్రకాష్ ముదిరాజ్, కర్క శివశంకర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గురజాల రాజు, కర్క నర్సింగరావు, బి.ఆర్.ఎస్ మహిళా నాయకురాలు శారదా, గురజాల నాగరాజ్, హెచ్.ఎ.ల్ యూనియన్ నాయకులు సురేష్, వడ్డే నాగార్జున, ఐ.సి.డి కంటైనర్స్ యూనియన్ నాయకులు జగన్, పాషా, కృష్ణయ్య, రాజనర్సింహ, గ్యానం, బొమ్మర్ది విజయ్, కర్కమహేష్, గురజాల భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలి

– సమాచార శాఖ కమిషనర్ ముకుంద రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, మే 27, ప్రజా జ్యోతి :** అర్హులైన ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరుతూ, సమాచార ప్రజాసంబంధాల శాఖ కమిషనర్ ముకుంద్ రెడ్డి ఐఏఎస్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి నగర ప్రాంతాల వరకు పనిచేస్తున్న పాత్రికేయులకు అక్రిడిటేషన్ కార్డులు అందించడం ద్వారా వారికి ప్రభుత్వ గుర్తింపు, భద్రత, సౌకర్యాలు కల్పించబడతాయని అన్నారు.అర్హులైన ప్రతి పాత్రికేయుడికి అక్రిడిటేషన్ కార్డు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,జర్నలిస్ట్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫాబెట్జ్ ఇంటర్నేషనల్ ప్రీస్కూల్ నీ ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, మే 27, ప్రజా జ్యోతి :** జమ్మిగడ్డ జి ఆర్ రెడ్డి నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన స్కూల్ నీ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిన్నారుల భవిష్యత్తుకు బలమైన పునాది



ప్రీ-స్కూల్ విద్యేనని పేర్కొన్నారు. ఆధునిక సదుపాయాలు, ప్లే వే పద్ధతిలో బోధన, అనుభవజ్ఞులైన టీచర్లతో పిల్లలకు నాణ్యమైన విద్య అందించడం అభినందనీయమన్నారు. ప్లేగ్రూప్, నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులతో పాటు డే కేర్ సౌకర్యాలు అందుబాటులో ఉండటం తల్లిదండ్రులకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. చిన్నారుల సృజనాత్మకత, మానసిక వికాసానికి ఇలాంటి విద్యాసంస్థలు తోడ్పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి పాఠశాల యాజమాన్యం, తల్లిదండ్రులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వివోఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

- రూ.20 వేల వేతనం, ఆరోగ్య బీమా ఇవ్వాలి
- వివోఏ జంగయ్య
- చేవెళ్లలో 10 వ రోజు చేరుకున్న వివోఏల సమ్మె



**చేవెళ్ల మే 27(ప్రజా జ్యోతి):** గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న వివోఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని వివోఏ జంగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేవెళ్ల మండల కేంద్రంలో నిర్వహించిన వివోఏల నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. తాను వికలాంగుడినని, పదేళ్లుగా వివోఏగా పనిచేస్తున్నప్పటికీ సరైన గుర్తింపు, భద్రత కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వివోఏలకు నెలకు రూ.20 వేల వేతనం చెల్లించి, ఆ మొత్తాన్ని నేరుగా వ్యక్తిగత బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని కోరారు. హెచ్‌ఆర్ పాలసీ అమలు చేసి రూ.20 లక్షల ఆరోగ్య బీమా కల్పించడంతో పాటు ట్యాబ్ సౌకర్యం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హత ఉన్న వివోఏలకు సీసీలుగా పదోన్నతులు ఇవ్వాలని కోరారు. ఈ
కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు కవిత, ప్రధాన కార్యదర్శి ప్రమీల, కోశాధికారి రావుల జ్యోతి, సలహాదారు చంద్రశేఖర్, వివోఏలు పద్మ, మంజుల, మాధవి, హేమలత, లలిత, సుజాత, మమత, అమృత, స్వప్న, నిర్మల, అనిత, సుశీల, రాములు, శంకర్, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

## కోహెడ మార్కెట్ శంకుస్థాపన కార్యక్రమ పనులను పరిశీలించిన చిలుకా మధుసూదన్ రెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్టు మే 27 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రానికి మణిహారంగా నిలవనున్న కోహెడ అంతర్జాతీయ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను జూన్ 3న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయబోతున్న నేపథ్యంలో కోహెడలోని సర్వేనెంబర్ 167/1 చురుకుగా సాగుతున్న శంకుస్థాపనకు సంబంధించిన పనులను బుధవారం గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి,వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కరాచారి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లతో కలసి ఆయన పర్యవేక్షించారు. కోహెడ గ్రామపంచాయతీ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్ ప్రక్కన అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో నూతన సమీకృత మార్కెట్ ఏర్పాటు కాబోతుండడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయబోతున్న మార్కెట్ శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసే ప్రముఖ రాజకీయ నాయకులు,ప్రభుత్వ అధికారులు,రాష్ట్రం నలుమూలల నుండి విచ్చేసే రైతులు,ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## బక్రీద్ పండుగ వేళ ఉదయం 8 గంటలకు ప్రత్యేక ప్రార్థనలు ::



**కొడంగల్ మే 27 ప్రజా జ్యోతి న్యూస్ :** బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం ఈద్గాలో ఉదయం 8 గంటలకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్నట్లు మైనారిటీ నాయకులు ఎస్.ఎం.గౌసన్, అఫ్రోజ్ ఖాన్ తెలిపారు. అంతకు ముందు జామే మస్జీద్ నుంచి ఉదయం 7:30 గంటలకు ముస్లిం సోదరులు ర్యాలీగా ఈద్గాకు చేరుకుంటారని తెలిపారు. ఒక వేళ వర్షం వస్తే జామే మస్జీద్ లో ఉదయం 8 గంటలకు, మక్కా మస్జీద్ లో 9 గంటలకు, ఇబ్రహీం మస్జీద్ లో 8:30 గంటలకు, మదరస మస్జీద్ లో ఉదయం 7 గంటలకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

## శ్రీ రామాంజనేయ యుద్ధం వీధి నాటకం ముగింపు వేడుక :



**కొడంగల్ మే 27 ప్రజా జ్యోతి న్యూస్ :** కొడంగల్ మండలం అప్పాయిపల్లి గ్రామంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో శ్రీ రామాంజనేయ యుద్ధం వీధి నాటకం ముగింపు వేడుక వైభవ పేతంగా నిర్వహించారు. ఈ వీధి నాటకాన్ని వీక్షించడానికి చుట్టుపక్కల ప్రాంతం నుంచి ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు ఈ వీధి నాటకంలో నటించిన కళాకారులు కంటికి కట్టినట్లు, వినసొంపుగా ఆటపాటలతో ప్రదర్శించడంతో ప్రజలు శ్రీరామాంజనేయ యుద్ధం వీధి నాటకాన్ని సంపూర్ణంగా ఆస్వాదించారని గ్రామ పెద్దలు కొనియాడారు. శ్రీ రామాంజనేయ యుద్ధం వీధి నాటకానికి ఆట పంతులు సందయ ఏయాతి, మహారాజా పాత్రధారులు సర్పంచ్ బొడ్రాయి వెంకటయ్య, ఉపసర్పంచ్ పకీరప్ప లు తమ పాత్రలతో ప్రజలను ఆకట్టుకున్నారు . వీధి నాటకంలో గ్రామస్తులు గోకుల్ సింగ్, సంగప్ప , చంద్రయ్య , అనంతయ్య , దత్తు సింగ్ , కిరణ్ సింగ్ , కిషన్ సింగ్, కాశయ్య గౌడ్ , శ్రీనాథ్ సింగ్ బాలరాజ్ గౌడ్, బసప్ప అశోక్ కిష్టప్ప భగవంతు నారాయణ తదితరులు మరియు గ్రామస్తులు భారీ సంఖ్యలో వీధి నాటకాన్ని వీక్షించారు.

## కళ్యాణ్ పూరి కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ఎమ్మెల్యే కు వినతిపత్రం



**ఉప్పల్, మే 27,మన ప్రజాశక్తి :** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ చిల్కానగర్ డివిజన్లోని కళ్యాణపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు వారి కార్యవర్గ సభ్యులతో కలిసి ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి ని వారి నివాసంలో కలిసి మర్యాద పూర్వకంగా వారికి శాలువాతో సత్కరించి కళ్యాణ్ పూరి కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు నిధులు కేటాయించాల్సిందిగా వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లో 80 శాతం పనులు పూర్తి చేశామని మిగిలిన 20 శాతం పనులు కమ్యూనిటీ హాల్స్ సీవరేజ్ పైప్ లైన్లు ఉన్నాయని కళ్యాణ్ పూరి వెల్ఫేర్ అసోసియేషన్ వారి అభ్యర్థన మేరకు వీలైనంత తొందరలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు నిధులు వెచ్చించి వీలైనంత తొందరలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేస్తామని వారికి హామీ ఇవ్వడం జరిగింది, కార్యక్రమంలో కళ్యాణపురి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శివరామరాజు వారి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల వికాస్ జనరల్ సెక్రెటరీ, గణేషన్ ఏఎస్ఎన్ మూర్తి ప్రకాష్ రావు అశ్వద్ధామ అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు

## బీసీల అభ్యున్నతికి హనుమంతరావు అనుభవం ఎంతో దోహదపడుతుంది

---- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

– ప్రభుత్వ సలహాదారు హనుమంతరావును కలిసిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 27 (ప్రజా జ్యోతి):** బీసీల అభ్యున్నతికి హనుమంతరావు అనుభవం ఎంతో దోహదపడుతుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.
తెలంగాణ ప్రభుత్వ వెనుకబడిన తరగతుల సంక్షేమం మరియు అభివృద్ధి సలహాదారుగా నియమితులైన సీనియర్ నాయకులు వి. హనుమంతరావును ఆయన నివాసంలో బుధవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం, వీరిద్దరూ రాష్ట్రంలోని బీసీ సంక్షేమ కార్యక్రమాలు మరియు రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని పలు అభివృద్ధి అంశాలపై కొద్దిసేపు ప్రత్యేకంగా చర్చించుకున్నారు. బీసీల అభ్యున్నతికి హనుమంతరావు అనుభవం ఎంతో దోహదపడుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు.

## నాచారం డివిజన్ శ్రీనగర్ కాలనీ పార్కులో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయండి

– బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ కు వినతి



**ఉప్పల్, మే 27, ప్రజా జ్యోతి :** నాచారం డివిజన్ శ్రీనగర్ కాలనీలో ఉన్న పార్కులో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని అలాగే శ్రీనగర్ కాలనీ రోడ్డు కూడా పాడైందని కొత్త సిమెంటు రోడ్డు నిర్మించాలని కాలనీవాసులు బారాస రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. తప్పకుండా త్వరలోనే ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయిస్తామని అలాగే రోడ్లు కూడా వేయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటేష్ శ్రీనివాస్ బాలకృష్ణ భూషణ్ వినోద్ తదితరులు పాల్గొన్నారు

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కలిసి కేదార్నాథ్ బద్రీనాథ్ ల ప్రసాదాన్ని అందజేసిన గుడి మధుసూదన్ రెడ్డి



**ఉప్పల్, మే 27, ప్రజా జ్యోతి :** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుడి మధుసూదన్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు, ఇటీవల ఉత్తరాఖండ్‌లోని ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రాలు కేదార్నాథ్ బద్రీనాథ్ ధామాలను దర్శించుకుని, అక్కడి జ్యోతిర్లింగ స్వామివారి ఆశీర్వాదాలతో తీసుకువచ్చిన పవిత్ర ప్రసాదాన్ని ఎమ్మెల్యే కు అందజేయడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ హిమాలయ పర్వత శ్రేణుల్లో వెలసిన కేదార్నాథ్ ఆలయం ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటి గా విశేష ప్రాధాన్యం కలిగి ఉండగా బద్రీనాథ్ ఆలయం శ్రీ మహావిష్ణువుకు అంకితమైన అత్యంత పవిత్రమైన ధామాలలో ఒకటిగా భక్తుల ఆరాధన పొందుతోంది. ఈ రెండు క్షేత్రాల దర్శనం ఆధ్యాత్మికంగా ఎంతో విశిష్టమైనదిగా భావిస్తారు. అని అన్నారుఈ కార్యక్రమంలో
ఈరేల్లి రవీందర్ రెడ్డి రాచలూరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే పరమావధిగా, నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా అనునిత్యం ప్రజలకు అందుబాటులో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ మే 27(ప్రజా జ్యోతి ):** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, సంక్షేమ సంఘాల సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిసి పలు ఆహ్వానాలు, వినతిపత్రాలు అందజేశారు.

## అంజయ్య నగర్‌లో పాదయాత్ర చేసిన జెకె శేఖర్ యాదవ్



**కుత్బుల్లాపూర్ మే 27(ప్రజా జ్యోతి ):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ జెకె శేఖర్ యాదవ్ జగద్గిరిగుట్ట 280 వ డివిజన్ అంజయ్య నగర్‌లో పాదయాత్ర నిర్వహించారు. బస్తీ వాసుల కోరిక మేరకు ఆయన అక్కడి ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ముఖ్యంగా తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని స్థానికులు తెలిపారు. కొత్త బోర్ వేయించడం తో పాటు పాత బోర్లను మరమ్మతులు చేయించాలని వారు కోరారు. దీనిపై స్పందించిన శేఖర్ యాదవ్ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే కొత్త బోర్ ఏర్పాటు విషయాన్ని ఎంపీ ఈటెల రాజేందర్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని, కాలనీలో అవసరమైన మౌలిక సదుపాయాల కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అరుణ్, శ్రీహరి, రమేష్, జగన్ ముదిరాజ్, ముత్యాల్ మరియు బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆహ్వానం.



**కుత్బుల్లాపూర్ మే 27(ప్రజా జ్యోతి ):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కరమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు.

## కొన్ని సంవత్సరాల నుండి సేవ చేస్తే ఈరకంగా అవమానించడం ఆవేదన కలిగిస్తుంది

ఉప్పల్ రెడ్డి-కాపు స్మశాన వాటిక మాజీ అధ్యక్షులు దుబ్బ నరసింహారెడ్డి.





**ఉప్పల్, మే 27, ప్రజా జ్యోతి :** ఉప్పల్ రెడ్డి-కాపు స్మశాన వాటిక గత పాలకమండలి సంరక్షణ కమిటీ శిలాఫలకం(రిజిస్టర్ నంబర్:383/2021) తొలగించడంపై మాజీ అధ్యక్షులు ఉప్పల్ గ్రామ పెద్దలు దుబ్బ నరసింహారెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మేము అధ్యక్ష కార్యదర్శులుగా దుబ్బ నరసింహారెడ్డి, మేకల మోహన్ రెడ్డి తదుపరి మేకల మధుసూదన్ రెడ్డి, సభ్యులు నిస్వార్థంగా సేవ చేసి స్మశాన వాటికను అభివృద్ధి చేస్తే కుసంస్కారులు ఇలాంటి అన్యాయమైన చర్యలు చేయడం మంచి పద్ధతి కాదు అని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఇటీవల నూతనంగా ఏర్పడిన పాలకమండలి అధ్యక్షులు మేకల హనుమంత రెడ్డి అదేవిధంగా సభ్యులు యధావిధిగా శిలాఫలకం ను ఏర్పాటు చేసి మీ గౌరవాన్ని కాపాడుకోవాలని సూచించారు.

## ఈ నెల 31 న ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం

**చేవెళ్ల మే 27(ప్రజా జ్యోతి):** కిమ్స్ ఫౌండేషన్, టీమ్ కమలాకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 44 వ యాత్రలో భాగంగా ఈ నెల 31న చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పామెన శివారులో ఉన్న సంస్కృతి స్కూల్‌లో ఉచిత జీర్ణవ్యవస్థ క్యాన్సర్ స్క్రీనింగ్ మొబైల్ క్లినిక్ శిబిరం నిర్వహించనున్నట్లు పాఠశాల డైరెక్టర్ అత్తెల్లి శశిపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ రెహానా తెలిపారు. ఉదయం 8:30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగే ఈ శిబిరంలో ప్రజలు పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. జీర్ణవ్యవస్థకు సంబంధించిన వ్యాధులను ముందస్తుగా గుర్తించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. శిబిరంలో అల్ట్రాసౌండ్ అబ్డోమెన్, యూజీఐ ఎండోస్కోపీ, రక్త పరీక్షలు, ఫైబ్రో స్కాన్, హెచ్‌పైలోరీ, సీరం క్రియాటినిన్ తదితర పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరిసర గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధికి పెద్దపేట

- కైతలాపూర్ లో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను 62 మంది నిరుపేదలకు కేటాయింపు
- లబ్ధిదారుని ఇంట్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు





**కూకట్ పల్లి, మే 27 (ప్రజా జ్యోతి) :** హైదరాబాద్ విశ్వ నగరంగా రూపొందాలంటే కలుషితంకాని త్రాగునీరు, రహదారులు, విద్యుత్తు, డ్రైనేజీ వ్యవస్థ వంటి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని కైతలాపూర్ లో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను 62 మంది నిరుపేదలకు కేటాయించారు. దీనికి సంబంధించిన పట్టాలను బుధవారం మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఇందుకు సంబంధించిన ఓ ఇంటిలో మంత్రి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధికి పెద్దపేట వేయడం జరుగుతుందని ఇందులో భాగంగానే ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణం, పెట్రోల్ బంకుల కేటాయింపు నూతనంగా కొనుగోలు చేసే బస్సులను మహిళా సంఘాలకు కేటాయించి తద్వారా వారు ఆర్థికంగా ఎదిగేందుకు ఎన్నో పథకాలను చేపట్టిందన్నారు. చదువుకున్న యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమం తీసుకోవడం జరిగిందన్నారు. కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ మాట్లాడుతూ కూకట్ పల్లి లో నియోజకవర్గంలో ఎక్కువ శాతం నిరుపేదలే ఉన్నారని, వారికి అధిక మొత్తంలో నిధులు కేటాయించాలని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కట్టించాలని మంత్రికి విన్నవించారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్, కలెక్టర్ మనో చౌదరి, జోనల్ కమిషనర్, ఎమ్మార్వో, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ స్ఫూర్తితోనే శేరిలింగంపల్లి ప్రగతి

- రాజకీయాల్లో ఓనమాలు నేర్పిన ఆరాధ్యదైవం ఎన్టీఆర్
- మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన మహానాయకుడు
- తెలుగుజాతి ఉన్నంతవరకు ఆయన కీర్తి చిరస్థాయి
- ఎన్టీఆర్ జయంతి సందర్భంగా మధుర స్మృతులు గుర్తుచేసుకున్న ఆరికెపూడి గాంధీ
- ఎన్టీఆర్ స్ఫూర్తితోనే ఎమ్మెల్యేగా ఎదిగానన్న గాంధీ



**కూకట్ పల్లి, మే 27 (ప్రజా జ్యోతి) :** తెలుగుజాతి ఖ్యాతిని ఖండాంతరాలు దాటించిన విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు.. సంక్షేమానికి సరికొత్త నిర్వచనం చెబుతూ రాజకీయాల్లో నవశకానికి నాంది పలికిన యుగపురుషుడు నందమూరి తారక రామారావు. ఎన్టీఆర్ అంటే ఒక పేరు కాదు.. ప్రగతికి, పోరాటానికి ఒక సజీవ సాక్ష్యం. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆ మహానాయకుడితో తనకున్న అనుబంధాన్ని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ ఆరికెపూడి గాంధీ మీడియాతో పంచుకున్నారు. ఆయన స్ఫూర్తి, ఆశయాలే తన రాజకీయ ప్రస్థానానికి దిక్సూచి అంటూ ఆయన ప్రవేశపెట్టిన చారిత్రాత్మక సంస్కరణలను గాంధీ అత్యంత భావోద్వేగంతో గుర్తుచేసుకున్నారు. తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని విశ్వవ్యాప్తం చేసిన వెండితెర ఇలవేల్పు నందమూరి తారక రామారావుతో తనకున్న ఆత్మీయ అనుబంధాన్ని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ నెమరువేసుకున్నారు. మే 28న ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని ఆయనకు ఘన నివాళు లర్పించారు. రాజకీయాల్లో తనకు ఓనమాలు నేర్పిన ఆదర్శమూర్తి ఆయనేనని, ఆయన ఆశయాలు, విలువలే పునాదిగా నేడు శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో అగ్రగామిగా నిలుపుతున్నట్లు తెలిపారు. ఒక సామాన్య కార్యకర్తగా ప్రస్థానం ప్రారంభించి, నేడు మూడవసారి ఎమ్మెల్యేగా ప్రజాసేవలో ఉన్నానంటే దానికి ఎన్టీఆర్ ఇచ్చిన స్ఫూర్తి, ఆయనతో సాగిన మధుర క్షణాలే కారణమని వెల్లడించారు. రాముడు, కృష్ణుడు అంటే ఇలాగే ఉంటారనేలా కోట్లాది మంది హృదయాల్లో ముద్ర వేసుకున్న ఎన్టీఆర్ రూపం అజరామరమని కొనియాడారు. కేవలం వెండితెరకే పరిమితం కాకుండా, రాజకీయాల్లోకి ప్రవేశించి నిఖార్సయిన పేదల పక్షపాతిగా నిలిచారని స్పష్టం చేశారు. పేదవాడి ఆకలి తీర్చడమే పరమావధిగా రెండు రూపాయలకే కిలో బియ్యం వంటి బృహత్తర సామాజిక పథకాన్ని ప్రవేశపెట్టిన మహోన్నతుడని శ్లాఘించారు. పరిపాలనా వికేంద్రీకరణకు అద్దం పడుతూ బ్రిటీష్ కాలం నాటి పాత తాలూకా వ్యవస్థను ధైర్యంగా రద్దు చేసి, మండల వ్యవస్థను తీసుకువచ్చిన ఘనత ఆ మహానాయకుడిదేనని గుర్తుచేశారు. దీనితో పాటుగా, సమాజంలో సగభాగమైన మహిళల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన మహాపురుషుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. దేశ చరిత్రలోనే తొలిసారిగా ఆడపిల్లలకు సైతం వారసత్వ ఆస్తిలో సమాన హక్కు కల్పిస్తూ చారిత్రాత్మక చట్టాన్ని తీసుకువచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందని ప్రశంసించారు. ఈ విప్లవాత్మక సంస్కరణల ద్వారా ప్రభుత్వ సేవలను నేరుగా గ్రామీణ ప్రజల చెంతకు చేర్చి, దేశవ్యాప్తంగా భారీ రాజకీయ, సామాజిక మార్పులకు నాంది పలికారని విశ్లేషించారు.

ఎన్టీఆర్ ఆశయాల వెల్లువలో ప్రభావితమై రాజకీయాల్లోకి వచ్చిన లక్షలాది మంది యువకుల్లో తాను ముందు వరుసలో ఉంటానని ఆరికెపూడి గాంధీ సగర్వంగా ప్రకటించారు. ఆ మహానుభావుడిని పలు దఫాలుగా ప్రత్యక్షంగా కలుసుకునే అరుదైన అదృష్టం తనకు దక్కిందని, ఆ తీపి గుర్తులు తన జీవితాంతం నిలిచిపోతాయని భావోద్వేగానికి లోనయ్యారు. అసలైన ప్రజా నాయకుడు ప్రజల మధ్య ఎలా ఉండాలి, వారి సమస్యలను ఎలా పరిష్కరించాలి అనే అత్యున్నత విలువలను ఎన్టీఆర్ ను చూసే నేర్చుకున్నట్లు చెప్పారు. ఆ మహానాయకుడి నీడన రాజకీయ పాఠాలు నేర్చుకోవడం, ఆయన అడుగుజాడల్లో నడవడం తన జీవితానికి దక్కిన అత్యంత అద్భుత వరంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు.

ప్రపంచవ్యాప్తంగా తెలుగు మాట్లాడే ఆఖరి వ్యక్తి ఉన్నంత వరకు ఎన్టీఆర్ కీర్తి, ఆయన ప్రతిష్ట అజరామరంగా వెలుగుతూనే ఉంటాయని స్పష్టం చేశారు. నాడు యువతలో ఆయన నింపిన చైతన్యం, నేర్పిన రాజకీయ విలువలను నేటికీ తూచా తప్పకుండా పాటిస్తున్నట్లు చెప్పారు. ఆయన ఆశయాల బలమే శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేసేందుకు తనకు కొండంత అండగా నిలుస్తోందని వివరించారు. ఎన్టీఆర్ జయంతి వేళ ఆయన చూపిన ప్రజా సంక్షేమ బాటలోనే పయనిస్తూ, నియోజకవర్గ సమగ్ర ప్రగతికి పునరంకితం అవుతామని ఉద్ఘాటించారు.

## కోహెడ సర్వేనెంబర్ 167/1 ను హైకోర్టు పట్టా భూమిగా గుర్తించింది.

హైకోర్టు అడ్వకేట్స్ మహమ్మద్ హుస్సేన్, నసీబ్



**అబ్దుల్లాపూర్ మెట్టు మే 27 (ప్రజాజ్యోతి)** కోహెడ గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 167/1 లోని 267 ఎకరాల విస్తీర్ణంలో గల భూమి పట్టా భూమిగా హైకోర్టు గుర్తించిందని హైకోర్టు అడ్వకేట్స్ మహమ్మద్ హుస్సేన్,నసీబ్ అన్నారు. బుధవారం కోహెడ గ్రామంలో భూములు కోల్పోతున్న రైతులతో కలసి విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి పూర్తి వివరాలను వెల్లడించారు. 8-8-24 సంవత్సరంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ, అబ్దుల్లాపూర్ మెట్టు తాసిల్దార్ కు కబ్జాలో ఉన్న రైతులను విచారించి వారికి పట్టా పాస్ బుక్కులు అందించాలని హైకోర్టు ఆదేశించిన పత్రాలను సంబంధిత అధికారులకు అందించడం జరిగిందన్నారు .ఒక సంవత్సరం గడిచినా కూడా కోర్టు ఆదేశాలను పట్టించుకోకుండా మిన్నకుండి పోయారన్నారు. 1955-1958 సంవత్సరంలో సాదు రాజయ్య నుండి రంగయ్య కు ఈ భూమిని విక్రయించినట్లుగా రికార్డులు ఉన్నాయన్నారు. ఇక్కడ భూమిలో వరి సాగు చేసుకోవడమే కాకుండా కూరగాయలు పండిస్తూ బ్రతుకుతెరువు కొనసాగిస్తున్నారని, ఇప్పటివరకు ప్రభుత్వ అధికారులు కబ్జాలో ఉన్న రైతులకు పట్టా పాస్ బుక్కులు ఇవ్వలేదన్నారు. ఈ భూమిని పట్టా భూమిగా హైకోర్టు గుర్తించిందన్నారు. 1992 వరకు రైతులు పన్నులు చెల్లించారన్నారు. ఇది ప్రభుత్వ భూమి కాదని ప్రైవేట్ భూమి అని హైకోర్టు కూడా గుర్తించిందని వారు స్పష్టం చేశారు. ఈ భూమిలో ఐదు మంది రైతులు పిటిషనర్లుగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో సాదు రాములు,సాదు యాదగిరి, సాధు సత్యనారాయణ, గోదాసు రఘు, పంది సతీష్, శీలం అంగత్ కుమార్, దూస రంగయ్య, హంసమ్మ, పోచి గారి శ్రీశైలం, యారా రాములు, బుడ్డ ఎల్లయ్య, సిద్దాల అంజయ్య, గంగని రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే టిఆర్ఎస్ పార్టీ ప్రధాన లక్ష్యం

- ఉచిత విద్య, వైద్యం హామీలతో ప్రజల్లో టిఆర్ఎస్‌కు ఆదరణ
- మే 30న మొయినాబాద్‌లో ఘనంగా టిఆర్ఎస్ జెండా పండుగ
- కల్వకుంట్ల కవితమ్మ సభ విజయవంతానికి నాయకుల పిలుపు



**మొయినాబాద్, మే 27 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రక్షణ సేన (టిఆర్ఎస్) పార్టీ ప్రజా సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తోందని చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జి బేగరి రాజు పేర్కొన్నారు. బుధవారం మొయినాబాద్ మండల కేంద్రంలో పార్టీ మండల ఇంచార్జి ఎండీ అన్వార్ ఖాన్, మేకగూడెం బిక్షపతి ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో తెలంగాణ జాగృతి బీసీ విభాగం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కుమ్మరి శివశంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మే 20 నుండి జూన్ 20 వరకు టిఆర్ఎస్ జెండా పండుగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా మే 30న మొయినాబాద్ మండల కేంద్రంలో టిఆర్ఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితమ్మ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీలకు చెందిన పలువురు నాయకులు టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. కల్వకుంట్ల కవితమ్మ ప్రకటించిన ఉచిత విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు, వ్యవసాయాభివృద్ధి, సామాజిక న్యాయం హామీలతో ప్రజలు ఆకర్షితులవుతున్నారని పేర్కొన్నారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలకు పార్టీలో సముచిత స్థానం, గౌరవం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో షేక్ మహ్మద్ నూర్ భాయ్, సంగేరి నాగేష్, పవన్, చాకలి విక్రం, కావలి శ్రీను ముదిరాజ్, బొక్క సురేందర్ రెడ్డి, బొక్క రవీందర్ రెడ్డి, సంజీవరెడ్డి, మలని రాజు, చాకలి వినోద్ కుమార్, గాండ్ల సంతోష్ కుమార్, బోడ భాస్కర్, నాగారం కృష్ణ యాదవ్, పెద్దింటి శ్రీశైలం ముదిరాజ్, కావలి అమర్ యాదవ్, ఎండీ అలీ, ఎండీ ఇనాయత్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్దాపూర్ లో డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేయనీయం

- ప్రజల ఆరోగ్యానికి హాని చేస్తే చూస్తూ ఊరుకోం
- మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్
- కొత్తూరు పాపిరస్ రిసార్ట్ లో బిఆర్ఎస్ నేతలతో సమావేశం
- హాజరైన మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్





**కొత్తూర్ మే 27 (ప్రజా జ్యోతి):** సిద్దాపూర్ లో డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేయనీయమని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ స్పష్టం చేశారు. కొత్తూరు పాపిరస్ రిసార్ట్ లో బిఆర్ఎస్ నేతలతో సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పారిశ్రామికీకరణలో భాగంగా సిద్దాపూర్ శివారులో ప్రభుత్వ భూములతో పాటు పేద రైతులకు అసైన్ చేసిన భూములను సేకరించేందుకు అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయించింది. మొదట ఈ ప్రతిపాదనను నేను వ్యతిరేకించాను. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుతో స్థానిక రైతులతో పాటు యువతకు ఉపాధి లభిస్తుందని అప్పటి అధికారులు వివరించడంతో అయిష్టంగానే ఒప్పుకున్నాను. రైతులు తామంతట తాముగా భూములు అప్పగిస్తేనే తీసుకోవాలని కండిషన్ పెట్టాను. తదనంతరమే భూసేకరణ చేపట్టి టీజీఐఐసీకి అప్పగించాము.కాలుష్యకారక పరిశ్రమలతో ఈ ప్రాంత ప్రజలు తీవ్రంగా నష్టపోయారని టీజీఐఐసీకి అప్పగించిన భూముల్లో ఐటి హబ్ ఏర్పాటు చేస్తే బాగుంటుందని చెబితే నాడు ఎన్నికల సమయంలో షాద్ నగర్ వేదికగా మాజీ మంత్రి కేటీఆర్ సానుకూలంగా స్పందించారు.అంతకుముందు ఎయిమ్స్ కళాశాల కోసం సిద్దాపూర్ భూములను నాటి మంత్రి జూపల్లి కృష్ణారావు, కలెక్టర్ టికే శ్రీదేవితో కలిసి పరిశీలించాము. ఇలా.. ఏ పని చేసినా ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నాటి ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టుల రూపకల్పన సాగింది.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతోనే సిద్దాపూర్ భూముల్లో పరిశ్రమలు కాకుండా చెత్త డంపింగ్ యార్డ్ కు ప్రతిపాదించడం ఇక్కడి రైతులను మోసగించడం కిందికే వస్తుంది. ఉపాధి కల్పించడం చేతకాకపోతే రైతుల భూములను తిరిగి ఇవ్వండి. లేదా మరో రైతాంగ పోరాటానికి సిద్దాపూర్ వేదిక అవుతుంది.." అని షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు.సిద్దాపూర్ డంపు యార్డ్ ప్రతిపాదనపై బుధవారం కొత్తూరులోని ప్యాపిరస్ రిసార్టులో బిఆర్ఎస్ నేతలతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.డంపు యార్డుకు వ్యతిరేకంగా అవసరమైతే అఖిలపక్షంతో కలిసి పోరాటం చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఆయన ప్రకటించారు. అధికార పార్టీ నేతలు సైతం దీనిని వ్యతిరేకిస్తున్నారని, ఈ విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని ఆయన సూచించారు. ప్రతిపాదిత భూములకు ఆనుకొని ఎస్టీ గురుకుల కళాశాల, పాఠశాల, సమీపంలో పవిత్ర పుణ్యక్షేత్రం జేపీ దర్గా, పీ అండ్ జీ లాంటి మల్టీ నేషనల్ పరిశ్రమలు ఉన్నాయని పేర్కొన్నారు. డంపింగ్ యార్డ్ వల్ల పరిశ్రమలు తరలి వెళ్లే అవకాశం ఉందని, వేలమంది ఉపాధి కోల్పోతారని ఆయన ఆందోళన వ్యక్తం చేస్తుంది. ఫ్యూచర్ సిటీకి కూతవేటు దూరంలో ఉన్న ఈ ప్రాంతంలో దంపు సిటీ ఏర్పాటు చేయడం సబబు కాదని వివరించారు. ప్రభుత్వం దీనిపై పునరాలోచన చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి,జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్,కొత్తూరు మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య దేవేందర్ యాదవ్,పార్టీ సీనియర్ నేతలు కడెం పల్లి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మె సత్యనారాయణ,మాజీ మండల అధ్యక్షుడు మెండే కృష్ణ,మాజీ ఎంపీటీసీ సభ్యుడు వడ్డే బాలయ్య,వడ్డే మహేష్, మాజీ కౌన్సిలర్లు నరసింహ గౌడ్ శ్రీనివాస్ గౌడ్,గోపాల్ గౌడ్, నేతలు గోవింద్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి,మిట్టు నాయక్,గోపాల్ నాయక్,కళ్ళెం నరసింహారెడ్డి, ఓం ప్రకాష్,కడాల శ్రీశైలం,రవి నాయక్,శ్రీను చారి,వెంకటేష్ సిటీకేబుల్,జోగు బాలరాజు, కుమ్మరిగూడ వెంకటేష్, ఆంజనేయులు,ప్రవీణ్, లక్ష్మయ్య,దన్నాడ జంగయ్య శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ పోరాట కమిటీ చైర్మన్ గా ఎమ్మె సత్యనారాయణ

మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ నేతృత్వంలో కమిటీ ఏర్పాటు.



**కొత్తూర్ మే 27 (ప్రజా జ్యోతి):** బిఆర్ఎస్ సిద్దపూర్ డంపింగ్ యార్డ్ పోరాట కమిటీ చైర్మన్ గా ఎస్ బి పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ నియమితులయ్యారు. డంపింగ్ యార్డ్ పై పోరాటం చేయడానికి బిఆర్ఎస్ పార్టీ సిద్ధమైంది. సందర్భంగా ఆ పార్టీ షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ నేతృత్వంలో పట్టణ కేంద్రంలోని పప్పీరస్ పోర్ట్ రిసార్ట్ లో సమావేశాన్ని నిర్వహించి పోరాటపటిమగల నాయకుడు ఎమ్మె సత్యనారాయణను చైర్మన్ గా నియమించారు. ఈ సందర్భంగా ఆయన కమిటీ సభ్యుల వివరాలను వెల్లడించారు.

సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ :-

చైర్మన్:- ఎమ్మె సత్యనారాయణ, ఎస్ బి పల్లి సెల్ నెంబర్:- 9000 8000 66

కో -ఆర్డినేటర్ :-కడెం పల్లి శ్రీనివాస్ గౌడ్,కొత్తూరు సెల్ నెంబర్ :-9848238822

అడ్వైజర్స్ :-1) దేవేందర్ యాదవ్ కొత్తూరు సెల్ నెంబర్:- 9848441418

2)మెండే కృష్ణయ్య తీగాపూర్ సెల్ నెంబర్ :- 98 483 70 980

3) యాదగిరి ఇమ్మనర్వ సెల్ నెంబర్:-9666907379

కన్వీనర్:- బొజ్జ శ్రీనివాస్ రెడ్డి, సిద్దాపూర్ సెల్ నెంబర్:- 9848239493

కోకన్వీనర్ :- పాత్లావత్ మీట్టు నాయక్, ఇన్ముల్ నర్వా నెంబర్:-9848582014

కమిటీ సభ్యులు:-1) వడ్డే బాలయ్య ఎక్స్ సర్పంచ్ సిద్దాపూర్ సెల్ నెంబర్ :-9603668909

2) గోపాల్ నాయక్ సర్పంచ్ ఇనుముల నర్వ సెల్ నెంబర్

(3)మధు సుధన్ రావు, మల్లాపూర్ సెల్ నెంబర్ :-

(4)బ్యాగరి సతయ్య గూడూరు మాజీ సర్పంచ్ సెల్ నెంబర్ :-

5) నరసింహారెడ్డి కుడిచెర్ల సెల్ నెంబర్

6) జంగయ్య కుడిచెర్ల సెల్ నెంబర్

7) రెడ్డి నాయక్ చింతగట్టు తండా సెల్ నెంబర్:-9848981604

8) బాబు రాజ్ నాయక్ పులిచెర్లకుంట తండా సెల్ నెంబర్:- 950 280 7876

9) రమేష్ నాయక్ సర్పంచ్ వైఎం తండా సెల్ నెంబర్:- 966 6424083

10) దామోదర్ రెడ్డి పెంజర్ల సెల్ నెంబర్

11) మణిక్ రెడ్డి కొడిచెర్ల సెల్ నెంబర్

12) నరేందర్ రెడ్డి సిద్దాపూర్ సెల్ నెంబర్

13) ఇంద్రసేనారెడ్డి ఇన్ముల్ నర్వ సెల్ నెంబర్ :-

14) గూని మహేష్ సిద్దాపూర్ సెల్ నెంబర్

15) మల్లేష్ యాదవ్ కొడిచెర్ల సెల్ నెంబర్:-

16) కడల శ్రీశైలం ఎస్బి పల్లి సెల్ నెంబర్ :-

17) పాత్లావత్ నార్య జూఎని తండా, సెల్ అఃశీ:-

18) నజీర్ సిద్దాపూర్ సెల్ నెంబర్

19) బి మల్లేష్ సిద్దాపూర్ సెల్ నెంబర్ :-

20) పాట్నావత్ నరేష్ వై ఎం తాండా సెల్ నెంబర్

21) హనుమంతు ఇన్ముల్ నర్వ సెల్ నెంబర్ :-

22) నరసింహ గౌడ్ కుడిచెర్ల సెల్ నెంబర్

23) సభావట్ గోపి ఇన్ముల్ నర్వ సెల్ :-

24) ఏసమోని రమేష్ సిద్దాపూర్ సెల్ నెంబర్

25) దేశాల జైపాల్ పెన్జర్ల సెల్ నెంబర్

26) విస్లావత్ మోహన్ నాయక్ కాచిగూడ తండా సెల్ నెంబర్

27) సంతోష్ నాయక్ ఎక్సర్పంచ్ కుడిచెర్ల తండా సెల్ నెంబర్

28) పట్లవత్ శంకర్ కుడిచెర్ల తండా సెల్ నెంబర్

29) సల్ల యాదగిరి ఇల్ములనర్వ సెల్ నెంబర్

30) పాత్లావత్ లక్ష్మణ్ ఇన్ముల్ నర్వ సెల్ నెంబర్ :-

31) వనం బాలరాజ్ ఎక్స్ సర్పంచ్ పెంజర్ల సెల్ నెంబర్

32) బ్యాగరి రాజు పెన్జర్ల సెల్ నెంబర్

33) సంఘీ గూడా జంగయ్య పెంజర్ల సెల్ నెంబర్

34) శ్రీనివాస్ పొడి చెర్ల సెల్ నెంబర్

35)ఎమ్మె అజయ్ ంఎ పల్లి సెల్ నెంబర్

36) జామకాయల కృష్ణయ్య ంఎ పల్లి సెల్ నెంబర్

37)ఎ పాండు ంఎ పల్లి సెల్ నెంబర్

38)ఐ నందు ంఎ పల్లి సెల్ నెంబర్ :-

39)ఎమ్మె మహేష్ ంఎ పల్లి, సెల్ నెంబర్

40)ఈ జంగయ్య ంఎ పల్లి సెల్ నెంబర్

41) ఎల్లరం మహేందర్ రెడ్డి, సిద్దాపూర్ సెల్ నెంబర్ :

42)కడల శ్రీకాంత్ సిద్దపుర్ సెల్,:-

43)ఎ కార్తీక్ గౌడ్ సిద్దాపూర్ సెల్ నెంబర్ :-

44)ప్రవీణ్ ఇన్ముల్ నర్వ సెల్ నెంబర్

45)రాజు మక్త గూడ వఇ సర్పంచ్ సెల్ నెంబర్ :- తదితరులు ఉన్నారు.

## బీజేవైఎం రాష్ట్ర నేత వైభవ్ రెడ్డికి అభినందనల వెల్లువ

- సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నేతలు, సంఘాల ప్రతినిధులు





**చేవెళ్ల, మే 27 (ప్రజాజ్యోతి):** బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైన డా. మల్గారి వైభవ్ రెడ్డికి చేవెళ్లలో అభినందనలు వెల్లువెత్తాయి. రాష్ట్ర స్థాయి బాధ్యతలు దక్కడంతో బీజేపీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. బీజేపీ జిల్లా కార్యదర్శి గుండన్నగారి వెంకట్ రెడ్డి, రాష్ట్ర ఎండోమెంట్ సెల్ సభ్యుడు కేశపల్లి వెంకట్ రాంరెడ్డి, సీనియర్ నాయకుడు బర్ల కృష్ణ యాదవ్ తదితరులు వైభవ్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువతలో దేశభక్తి, సేవాభావం పెంపొందించడంలో వైభవ్ రెడ్డి చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ఆయన మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం డా. వైభవ్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ ఆశయాల సాధనకు అంకితభావంతో పనిచేస్తానన్నారు. తనపై విశ్వాసం ఉంచి రాష్ట్ర స్థాయి బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. యువతను పార్టీ సిద్ధాంతాల దిశగా ముందుకు నడిపించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. సన్మానించిన వారిలో ధనుష్ రెడ్డి, సందీప్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

**ఫోటో, వీడియో గ్రాఫర్ల సంఘం సన్మానం**

భారతీయ జనతా పార్టీ యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమితులైన సందర్భంగా చేవెళ్ల మండల ఫోటో ఒ వీడియో గ్రాఫర్ల సంఘం సభ్యులు కూడా వైభవ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. రాష్ట్ర స్థాయిలో బాధ్యతలు చేపట్టడం చేవెళ్ల ప్రాంతానికి గర్వకారణమని సంఘం సభ్యులు పేర్కొన్నారు.

## జన గణన పై అన్ని సర్కిల్ డిప్యూటీ కమిషనర్లతో సమావేశం

జోనల్ కమిషనర్ రాధిక గుప్తా ఐఏఎస్





**ఉప్పల్, మే 27, ప్రజా జ్యోతి :** ఉప్పల్ జోన్ జోనల్ కమిషనర్ రాధికా గుప్తా, ఐఏఎస్ బుధవారం ఉప్పల్ జోనల్ మీటింగ్ హాల్లో జనగణన కార్యక్రమంపై అన్ని సర్కిళ్ల డిప్యూటీ కమిషనర్లు కోఆర్డినేటర్లు సూపర్వైజర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జనగణన పనులను ఖచ్చితత్వంతో పారదర్శకంగా నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఫీల్డ్ స్థాయిలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, హౌస్ లిస్టింగ్ డేటా సేకరణ పనులను బాధ్యతా యుతంగా నిర్వహించాలని సూచించారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో పనిచేసి, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని జోనల్ కమిషనర్ స్పష్టం చేశారు.

## హయత్ నగర్ రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ కు గాయాలు



**అబ్దుల్లాపూర్ మెట్టు మే 27 (ప్రజాజ్యోతి)** :రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ కు గాయాలైన సంఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం కిరాణం సరుకుల లోడుతో మేడ్చల్ నుండి ఆటోనగర్ వైపు వెళ్తున్న ఒక లారీ( ఆర్ జె10 జి ఏ 8723)హయత్నగర్ విజయవాడ జాతీయ రహదారి కెప్టెన్ కుక్ సమీపంలోకి బుధవారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో చేరుకుంటున్న క్రమంలో హఠాత్తుగా భారీ శబ్దంతో లారీ టైర్ పగిలిపోయింది. ఈ హఠాత్ పరిణామంతో లారీని అదుపు చేయలేక పోవడంతో వాహనం రోడ్డు డివైడర్ ను బలంగా ఢీకొంది. ఇదే సమయంలో వెనుక వైపు నుండి వస్తున్న మరో టిప్పర్ వాహనం ( టీజీ 07 డబ్ల్యూ 2459) వెనుక వైపు నుండి వేగంగా వచ్చి లారీని బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ క్యాబిన్ లో ఇరుక్కుపోవడంతో సమాచారం అందుకున్న హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నాగరాజ్ గౌడ్ తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని క్యాబిన్ లో ఇరుక్కుపోయిన డ్రైవర్ ను బయటకు తీసుకువచ్చేందుకు చర్యలు చేపట్టారు.డ్రైవర్ కు ఎలాంటి ప్రాణ నష్టం కలుగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. సకాలంలో స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని చర్యలు చేపట్టిన హయత్ నగర్ పోలీసులను పలువురు అభినందించారు.

## మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ

- చేవెళ్లలో ఎమ్మెల్యే కాలే యాదయ్య చేతుల మీదుగా పంపిణీ





**చేవెళ్ల మే 27(ప్రజా జ్యోతి):** మహిళల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ కార్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల భాగంగా మహిళా వార్షికోత్సవ కార్యక్రమంలో మహిళలకు ఇందిరమ్మ చీరలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద మహిళలకు ఉపయోగపడేలా ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. అర్హత గల కుటుంబానికి ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఇందిరమ్మ చీరలు అందుకున్న మహిళలు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ దేవర సమత వెంకట్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ యాదగిరి, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## ఉద్యోగి విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తికి రిమాండ్ విధించిన వనస్థలిపురం పోలీసులు

అబ్దుల్లాపూర్ మెట్టు మే 27 (ప్రజాజ్యోతి) ప్రభుత్వ ఉద్యోగి విధులకు ఆటంకం కలిగించిన ఓ వ్యక్తిని పోలీసులు రిమాండ్ కు తరలించిన సంఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఎస్సై గిరీష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 26న మంగళవారం కమ్మగూడలోని హనుమాన్ నగర్ లో జనగణన కార్యక్రమంలో భాగంగా విధులు నిర్వర్తిస్తున్న కోరే మల్లయ్య అనే ప్రభుత్వ ఉద్యోగి హనుమాన్ నగర్ లోని జన గణన కోసం ప్రగతి నగర్ ప్లాట్ నెంబర్ 52 లో నివసిస్తూ వ్యాపారిగా ఉన్న దొంతం వంశీధర్ రెడ్డి ఇంటికి జన గణన కోసం వెళ్ళాడు.ఆ ఇంటి యజమాని ప్రభుత్వ ఉద్యోగి విధులకు ఆటంకం కల్పించడమే కాకుండా అతనిపై దాడికి పాల్పడ్డాడు. దీంతో బాధితుడు వనస్థలిపురం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు.ఫిర్యాదు అందుకొని కేసు నమోదు చేసిన వనస్థలిపురం పోలీసులు సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించారు. వనస్థలిపురం ఇన్స్పెక్టర్ ఎస్.రవిబాబు పర్యవేక్షణలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరుగుతుందని ఎస్సై గిరీష్ కుమార్ తెలిపారు.

## ఎన్ హెచ్-44 ఎలివేటెడ్ కారిడార్ బాధిత చిరు వ్యాపారులకు నష్టపరిహారం చెల్లించాలి

. ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్‌కు జంపన ప్రతాప్ వినతి



**బోయిన్ పల్లి, మే 27 (ప్రజాజ్యోతి):** కంటోన్మెంట్ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న ఎన్ హెచ్-44 ఎలివేటెడ్ కారిడార్ కారణంగా ఉపాధి కోల్పోతున్న చిరు వ్యాపారులు, దుకాణదారులకు ప్రభుత్వం తగిన నష్టపరిహారం చెల్లించాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.న్యూ బోయినపల్లి పరిధిలోని సంజీవయ్య నగర్, కృష్ణారెడ్డి నగర్, చిన్నతోకట్ట, కడప్పురా తదితర ప్రాంతాల గుండా వెళ్లే ఎన్ హెచ్-44 రహదారి ఇరువైపులా నాలుగు దశాబ్దాలుగా చిన్నచిన్న వ్యాపారాలు నిర్వహిస్తూ కుటుంబాలను పోషిస్తున్న వ్యాపారులు ప్రస్తుతం ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు.ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి తాము వ్యతిరేకం కాదని, కానీ జీవనాధారాన్ని కోల్పోతున్న పేద వ్యాపార కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని కోరారు. రాజ్యాంగంలోని ఆర్టికల్-21 ప్రకారం జీవించే హక్కుతో పాటు ఉపాధి హక్కును కూడా పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ప్రతాప్ పేర్కొన్నారు.చిరు వ్యాపారులకు తగిన న్యాయం జరిగేలా స్థానిక ఎమ్మెల్యే శ్రీగణేష్ చొరవ తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా స్పందించిన ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్, రహదారి ఇరువైపులా వ్యాపారాలు నిర్వహిస్తున్న వారి వివరాలపై సమగ్ర సర్వే నిర్వహించి నష్టపరిహారం అంశంపై న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు ప్రతాప్ తెలిపారు.డిప్యూటీ కలెక్టర్‌ను కలిసిన వారిలో జంపన ప్రతాప్‌తో పాటు పలువురు చిరు వ్యాపారులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి-65పై ప్రమాదాల నివారణకు అధికారుల సంయుక్త పరిశీలన

ఏసీపీ కూకట్‌పల్లి ట్రాఫిక్ కె. వెంకటయ్య



**కూకట్‌పల్లి, మే 27 (ప్రజా జ్యోతి)** :జాతీయ రహదారి-65 పరిధిలో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్న బ్లాక్ స్పాట్స్‌పై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక పరిశీలన నిర్వహించారు. ఏసీపీ కూకట్‌పల్లి ట్రాఫిక్ కె. వెంకటయ్య ఆధ్వర్యంలో ట్రాఫిక్, మున్సిపల్, రవాణా శాఖల అధికారులు సంయుక్తంగా ప్రమాద ప్రాంతాలను సందర్శించి ప్రమాదాలకు దారితీసే కారణాలను విశ్లేషించారు.ఈ పరిశీలనలో సైబరాబాద్ మున్సిపల్ అధికారులు మౌనిక (డిఈఈ, అల్విన్ సర్కిల్), శ్రావణి (ఏఈఈ, కూకట్‌పల్లి సర్కిల్), రమేష్ (డిఈఈ, మూసాపేట్ సర్కిల్), మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనుబాబు, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ శేఖర్ రెడ్డి, ఎస్సై రామకృష్ణ, ఆర్టీఏఎం సెల్‌కు చెందిన పీసీ రాజు, కూకట్‌పల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు. అధికారులు మెట్రో పిల్లర్ నంబర్లు 740 నుంచి 763 వరకు, 824 నుంచి 841 వరకు, అలాగే 874 నుంచి 896 వరకు ఉన్న ప్రమాద ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. రహదారి నిర్మాణ లోపాలు, ట్రాఫిక్ ఒత్తిడి, సిగ్నలింగ్ సమస్యలు, వాహనాల వేగం తదితర అంశాలను సమీక్షించి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ప్రమాదాల సంఖ్యను తగ్గించేందుకు రహదారి భద్రతా ప్రమాణాలను మెరుగుపరచడం, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు బలోపేతం చేయడం వంటి అంశాలపై అధికారులు సూచనలు చేసినట్లు తెలిపారు.

## ఏకో టౌన్ వద్దు ఇండస్ట్రియల్ పార్కే కావాలి

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి గారిని కలిసి ఎకో పార్క్ ప్రతిపాదన విరమించుకోవాలి కోరిన ఎమ్మెల్యే



**కొత్తూర్ మే 27 (ప్రజా జ్యోతి):** షాద్ నగర్ నియోజక వర్గంలోని సిద్దాపూర్ గ్రామంలో ఎకో టోన్ ను ఏర్పాటు చేయవద్దని షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఎమ్మెల్యే రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డిని కలిసి కోరారు. సిద్దాపూర్ మరియు పరిసర గ్రామాల ప్రజలు ఎకో టోన్ ప్రతిపాదనకు పూర్తిగా వ్యతిరేకం అని తెలిపారు. మా ప్రజలు ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పడితే ఇక్కడి ప్రజలకు ఉపాధి దొరుకుతుందని భూములు ఇచ్చారు.కానీ ఎకో టౌన్ లాంటి ప్రతిపాదన తెచ్చి మా ప్రాంతాలలో పర్యావరణ సమస్యలను కొని తెచ్చుకోవడానికి సిద్ధంగా లేమని ఎమ్మెల్యే గారు తెలిపారు. ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ...సిద్దాపూర్ లో ఏకో టౌన్ ప్రతిపాదన వద్దని కోరుతున్నందున ముఖ్యమంత్రి గారికి నివేదిస్తానని తెలిపారు. ప్రజలకు అనుకూలంగా నిర్ణయం ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాశీనాథ్ రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా తలకొండపల్లిలో అపోలోఫార్మసీ ప్రారంభోత్సవం





**తలకొండపల్లి,మే27 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో బుధవారం అపోలో ఫార్మసీ నూతన శాఖ ప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి తలకొండపల్లి అపోలో ఫార్మసీ ఇంచార్జ్ మాకని శ్రీధర్,స్థల యజమాని దోమ రాం రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై తలకొండపల్లిలో అపోలో ఫార్మసీని



ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మాకని శ్రీదర్ మాట్లాడుతూ....గ్రామీణ ప్రజలకు అధునాతన సదుపాయాలతో కూడిన అపోలో ఫార్మసీని ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని వారు పేర్కొన్నారు.ఈ స్టోర్ లో అత్యుత్తమ నాణ్యత గల మందులను అందుబాటులోకి తీసుకొచ్చామని వారు తెలిపారు.ఈ స్టోర్లో కొత్తగా మొదటి కొనుగోలపై ప్రత్యేక తగ్గింపులు ఉంటాయని వారు సూచించారు.వినియోగదారుల సౌకర్యం కోసం ఆన్లైన్ ద్వారా త్వరలోనే మందులను ఆర్డర్ చేసుకునే సదుపాయం కూడా కల్పిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో అపోలోఫార్మసీ సిబ్బంది తేజ,శ్రీకాంత్,స్వప్న,వినయ్ తదితరులున్నారు.

## సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకొని తల్లీ కొడుకు మృతి



**అబ్దుల్లాపూర్ మెట్టు మే 27 (ప్రజాజ్యోతి)** తాళి కట్టిన భర్త మృతి చెందాడనే మనస్థాపంతో భార్య,జన్మనిచ్చిన తండ్రి తనకు దూరమయ్యాడనే బెంగతో కొడుకు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ ఎస్సై మాధవరావు తెలిపిన వివరాల ప్రకారం అబ్దుల్లాపూర్ మెట్టు లష్కర్ గూడా రోడ్డులోని కనకదుర్గ నగర్ కాలనీలో పసుల కళావతి(45) తన కుమారుడు శివకుమార్(20) తో కలసి జీవిస్తూ టైలరింగ్ వృత్తిని జీవనాధారంగా చేసుకుంది.కాగా గత ఆరు నెలల క్రితం పసుల కళావతి భర్త కళాధర్ మరణించడం జరిగింది. దీంతో తీవ్ర మానసిక వేదనకు గురైన తల్లి కొడుకులు చనిపోవాలని నిర్ణయించుకొని బుధవారం ఉదయం ఎనిమిది గంటల 30 నిమిషాల సమయంలో వారి నివాసంలో ఉన్న సీలింగ్ ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు.తమ ఆత్మహత్యకు ఎవరు కారణం కాదని తన భర్త చనిపోవడంతో మానసికంగా వేదనకు గురై ఆత్మహత్య చేసుకుంటున్నట్లుగా వారు సూసైడ్ నోట్ లో పేర్కొన్నారు. అబ్దుల్లాపూర్ మెట్టు ఇన్స్పెక్టర్ వై అశోక్ రెడ్డి పర్యవేక్షణలో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నామని, మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించడం జరిగిందని ఎస్ఐ మాధవరావు తెలిపారు.

## పేద ముస్లిం కుటుంబాలకు ఉచితంగా కుర్బానీ మాంసం పంపిణీ అభినందనీయం

. అజ్వా ఎగ్జాటిక్ ఫామ్ సేవలు ప్రశంసనీయం : జంపన ప్రతాప్



**బోయిన్ పల్లి, మే 27 (ప్రజాజ్యోతి):** ప్రతి సంవత్సరం బక్రీద్ పండుగను పురస్కరించుకొని న్యూ బోయిన్ పల్లి పింఛన్ లైన్‌లోని అజ్వా ఎగ్జాటిక్ ఫామ్ అధినేత మొహమ్మద్ షకీబ్ షరీఫ్ బస్తీల్లోని పేద ముస్లిం కుటుంబాలకు ఉచితంగా కుర్బానీ మాంసం పంపిణీ చేయడం అభినందనీయమని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ అన్నారు.బక్రీద్ సందర్భంగా ఈసారి అజ్వా ఎగ్జాటిక్ ఫామ్‌లో పెంచుతున్న కర్ణాటకకు చెందిన మేలు రకం జాతి గొర్రెలు స్థానికులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో జంపన ప్రతాప్ ఫామ్‌ను సందర్శించి గొర్రెల ప్రత్యేకతలను పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, సుమారు 15 కేజీల బరువుతో ఉండే ఒక్కో గొర్రె కర్ణాటకలో లక్ష రూపాయలకు పైగా విక్రయించబడుతుందని తెలిపారు. అలాంటి ఖరీదైన గొర్రెలను పెంచి, వాటి మాంసాన్ని పేద కుటుంబాలకు ఉచితంగా పంపిణీ చేయడం ద్వారా మొహమ్మద్ షకీబ్ షరీఫ్ అనేక కుటుంబాల్లో ఆనందాన్ని నింపుతున్నారని కొనియాడారు.సామాజిక సేవా దృక్పథంతో ప్రతి ఏడాది వందలాది కుటుంబాలకు సహాయం అందించడం ఆదర్శనీయమని ప్రతాప్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మౌల, ఫాహద్, సాజిద్, నజీర్, పైసల్, హర్షది తదితరులు పాల్గొన్నారు.

## కాలే యాదయ్యకు మంత్రి పదవి ఇవ్వాలి

– మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఫయాజుద్దీన్



**చేవెళ్ల మే 27 (ప్రజా జ్యోతి):** ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యకు రాష్ట్ర కేబినెట్‌లో స్థానం కల్పించాలని మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొహమ్మద్ ఫయాజుద్దీన్ ప్రభుత్వాన్ని కోరారు. ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావిస్తూ సేవ చేస్తున్న నాయకత్వానికి మంత్రి పదవి లభిస్తే చేవెళ్ల నియోజకవర్గ అభివృద్ధికి మరింత బలం చేకూరుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించిన కాలే యాదయ్యను కేబినెట్ మంత్రిగా నియమించి లక్షలాది మంది ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. "ప్రజల కోసం బ్రతికే నాయకుడికి ప్రజల తరఫున గౌరవం ఇవ్వాలి" అని ఫయాజుద్దీన్ పేర్కొన్నారు.

# ఉప్పల్ బాగాయత్ అభివృద్ధి

– ఎంఎంసీ కార్పొరేషన్ భవన నిర్మాణానికి సీఎం చేతుల మీదుగా భూమి పూజ
– ఉప్పల్ బాగాయత్‌లో రూ.3.10 కోట్లతో ఖాళీ స్థలాల పరిరక్షణకు ప్రహరీ గోడల నిర్మాణం





**ఉప్పల్, మే 27, ప్రజా జ్యోతి :** ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి బుధవారం ఉప్పల్ బాగాయత్‌లో విస్తృతంగా పర్యటించారు. పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ .. "త్వరలోనే ఉప్పల్ బాగాయత్‌లో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (వీవీజ) భవన నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి భూమి పూజ చేయనున్నారు ఇప్పటికే 10 ఎకరాల స్థలం ం 100 కోట్ల రూపాయలు సీఎం మంజూరు చేశారు,ఉప్పల్ బాగాయత్‌లో ఖాళీ స్థలాల పరిరక్షణకు రూ.3.10 కోట్లతో ప్రహరీ గోడల నిర్మాణం చేపడుతున్నాం. బుధవారంప్రహరీ గోడల నిర్మాణ పనులు, కొత్తగా ఏర్పాటు చేస్తున్న బోర్ పనులను పరిశీలించడం జరిగింది, ఉప్పల్ బాగాయత్ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉంది. త్వరలోనే రూ.10 కోట్లతో మల్టీలెవల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ రూ.3.5 కోట్లతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం తో పాటు మిగతా అన్ని రకాల అభివృద్ధి పనులు చేపడతాం" అని తెలిపారు.కార్యక్రమంలో ఉప్పల్ భగాయత్ కాలనీ వాసులు వక్కంటి శ్రీనివాస్ రావు, బిజ్జుల రవీందర్ రెడ్డి, వంశీ చందర్ రెడ్డి, గోనె అర్జున్ రెడ్డి,విశ్వనాథ్, ఈగ సంతోష్ ముదిరాజ్,పూజల ప్రభాకర్ విప్లవ్ రెడ్డి,శివ ప్రసాద్ రావు, రవళి, స్వప్న, సుజాత, సూర్యగోపాల్, చారి, మూర్తి, మనోహర్ రెడ్డి, మహేష్, మురళి, రాఘవేంద్ర రెడ్డి, మల్లికార్జున్, సందీప్, యాదవల్లి రాజు, విప్లవ రెడ్డి, శ్రీనాథ్ రావు, శ్రీధర్ రెడ్డి, వెంకటయ్య సల్ల ప్రభాకర్ రెడ్డి, లింగంపల్లి రామకృష్ణ, తుమ్మల దేవి రెడ్డి, మంద మురళి కృష్ణారెడ్డి, వరకల మదన్ గౌడ్, ఖాజా మౌలానా అలుగుల అనిల్, వెంకటేశ్, బీమ్ సేన్, ఉపేందర్, నాగి రెడ్డి, లింగ రెడ్డి, తదితరులు. పాల్గొన్నారు.

# మాత రమాబాయి అంబేద్కర్‌కు ఘన నివాళులు

– అల్వాల్ సర్కిల్‌లో 91వ వర్ధంతి సందర్భంగా స్మరణ కార్యక్రమం





**అల్వాల్, మే 27 ప్రజా జ్యోతి:** మాత రమాబాయి అంబేద్కర్ గారి 91వ వర్ధంతి సందర్భంగా అల్వాల్ సర్కిల్ పరిధిలో రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఘనంగా నివాళులర్పణ కార్యక్రమం నిర్వహించారు. సమానత్వం, విద్య, సామాజిక న్యాయం కోసం జీవితాంతం అండగా నిలిచిన మహనీయురాలు మాత రమాబాయి అంబేద్కర్ గారిని ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు వినమ్రంగా స్మరించుకున్నారు. కార్యక్రమంలో మాత రమాబాయి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడిన నాయకులు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జీవిత ప్రయాణంలో మాత రమాబాయి అందించిన సహకారం ఎంతో విశిష్టమైందని పేర్కొన్నారు. కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తూ, సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన పోరాటానికి ఆమె వెన్నుదన్నుగా నిలిచారని కొనియాడారు. సమాజంలో సమాన హక్కులు, విద్యా ప్రాధాన్యత, సామాజిక న్యాయం వంటి విలువలను బలంగా నాటడంలో మాత రమాబాయి అంబేద్కర్ పాత్ర చిరస్మరణీయమని నాయకులు అభిప్రాయపడ్డారు. ఆమె త్యాగాలు, సేవలు నేటి తరానికి ఆదర్శమని పేర్కొంటూ, మహిళా సాధికారతకు ఆమె జీవితం ఒక గొప్ప ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు.

ఈ సందర్భంగా సమాజంలోని బలహీన వర్గాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, అంబేద్కర్ ఆశయాల సాధనకు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న కార్యకర్తలు మాత రమాబాయి అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ నినాదాలు చేశారు.

ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ వర్మ , రామ్మోహన్, అజయ్ రెడ్డి, కార్తిక్ గౌడ్ , శ్రీధర్ రెడ్డి, పద్మిని , టి. లక్ష్మణ్ , ఎం. సుజాత , ఉదయ్ ప్రకాష్, అజిత్ , అనిల్ , ఉషా , ప్రదీప్ , సచిన్ తదితర నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కమ్యూనిటీ హాల్‌కు కొత్త ఊపిరి

– యువత భవిష్యత్తు కోసం అభివృద్ధి పనులు చేపట్టిన లక్ష్మీకాంత్





**అల్వాల్, మే 27 (ప్రజా జ్యోతి):** అల్వాల్ సర్కిల్ పరిధిలోని వెంటరావుపేట కొత్తబస్తీలో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కమ్యూనిటీ హాల్‌కు త్వరలోనే కొత్త రూపు రానుంది. దాదాపు 20 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ కమ్యూనిటీ హాల్ ఎన్నో సామాజిక, సాంస్కృతిక, విద్యా కార్యక్రమాలకు కేంద్ర బిందువుగా నిలిచింది. యువత సమావేశాలు, కాలనీ ప్రజల అవసరాలు, పలు అవగాహన కార్యక్రమాలకు వేదికగా ఉపయోగపడిన ఈ హాల్ గత కొంతకాలంగా నిర్లక్ష్యానికి గురై తన అసలు ప్రాధాన్యతను కోల్పోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు ఉపయోగపడాల్సిన ఈ కమ్యూనిటీ హాల్ కొంతమంది నిర్లక్ష్యం కారణంగా దుర్వినియోగానికి గురవుతోందని, సరైన నిర్వహణ లేకపోవడంతో యువతకు ఉపయోగకరమైన కార్యక్రమాలు నిలిచిపోయాయని స్థానిక పెద్దలు తెలిపారు. పలుమార్లు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పెద్దగా స్పందన లేకపోవడంతో కాలనీ యువత, పెద్దలు కలిసి ప్రజాప్రతినిధులను ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మైనంపల్లి హనుమంతరావు గారి మార్గదర్శకత్వంలో సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుండే కాంగ్రెస్ నాయకుడు లక్ష్మీకాంత్ స్పందించి కమ్యూనిటీ హాల్ పునరుద్ధరణకు శ్రీకారం చుట్టారు. స్థానిక ప్రజలతో కలిసి హాల్‌ను పరిశీలించిన లక్ష్మీకాంత్, భవనంలో అవసరమైన మరమ్మతులు, శుభ్రత పనులు, విద్యుత్ సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, యువతకు ఉపయోగపడే విధంగా కొత్త కార్యక్రమాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించారు. అలాగే కమ్యూనిటీ హాల్‌ను తిరిగి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చి యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, విద్యార్థులకు ఉచిత కోచింగ్ తరగతులు, మహిళలకు అవగాహన కాకార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు చేపడతామని లక్ష్మీకాంత్ తెలిపారు. సమాజ అభివృద్ధికి కమ్యూనిటీ హాల్స్ కీలకమని, వాటిని ప్రజలకు ఉపయోగపడేలా మార్చడం అందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో కేబుల్ శేఖర్, నాగేష్, కృష్ణ గౌడ్, డివిజన్ ప్రెసిడెంట్ సంజీవ్ గౌడ్, కిరణ్, దేవేందర్, సంజీవ, భాస్కర్, మల్లెల శివ, అశోక్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, బబిత , వీనస్ మేరీ, లక్ష్మి, మక్కా జోసెఫ్, బాల్ వీర్, సాయి, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గడప లోపల కులం -- గడప దాటితే హిందువులం

. హిందూ సమ్మేళనం విజయవంతానికి సన్నాహక సమావేశం



**బోయినపల్లి, మే 27 (ప్రజా జ్యోతి):** హిందూ సమాజంలో కుల, మత, ప్రాంతీయ భేదాలను పక్కన పెట్టి అందరినీ ఒక్కటిగా చేసే లక్ష్యంతో హిందూ సమ్మేళనాలను నిర్వహిస్తున్నామని బోయినపల్లి హిందూ సమ్మేళన నిర్వహణ సమితి కార్యదర్శి బండి శ్రీనివాస్ తెలిపారు.గడప లోపల కులం -- గడప దాటితే హిందువులం అనే నినాదంతో హిందూత్వం, సనాతన సంస్కృతి పరిరక్షణతో పాటు హిందువుల ఐక్యత కోసం ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో బుధవారం బోయినపల్లిలోని జయనగర్ కాలనీలో జయశంకర్ విగ్రహం వద్ద రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) పలు హిందూ సంఘాల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించనున్న హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేసేందుకు సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బండి శ్రీనివాస్ మాట్లాడుతూ, హిందూ సనాతన ధర్మం కేవలం గతానికి పరిమితం కాకుండా దేశ భవిష్యత్తుకు కూడా మార్గదర్శకమని అన్నారు. వేగంగా మారుతున్న ప్రస్తుత ప్రపంచంలో మన మూలాలను గౌరవించుకుంటూ ఐకమత్యంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.గ్రామాలు, బస్తీల్లో జరిగే హిందూ సమ్మేళనాలు కేవలం వేడుకలు మాత్రమే కాకుండా, హిందూ సమాజ సంఘటనా శక్తిని చాటే వేదికలుగా నిలుస్తాయని తెలిపారు. దేశవ్యాప్తంగా ధర్మం పట్ల అవగాహన కల్పించడం, హిందూ సమాజాన్ని ఏకం చేయడం ఈ సమ్మేళనాల ప్రధాన ఉద్దేశమని వివరించారు.ఈ కార్యక్రమంలో వాన్నబోయిన నాగరాజు, బట్టు శంకర్, టీంకు గౌడ్, అల్లూరి వెంకటేష్, కొండల్, రాయల కుమార్, ఓం ప్రకాష్, రామారావు, ఏకాంబరం తదితరులు పాల్గొన్నారు.

## గాలి,వాన బీభత్సం రోడ్లపై విరిగిన చెట్లు



**తలకొండపల్లి,మే 27 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలో మంగళవారం రాత్రి ఈదురుగాలతో పాటు వర్షపాతం నమోదయింది.వానగాలి బీభత్సంతో ఆయా గ్రామాలలో రోడ్లపై అడ్డుగా చెట్లు విరిగి పడి ఉన్నాయి.మండలంలోని జంగారెడ్డిపల్లి గ్రామంలో రోడ్డుకు అడ్డుగా పడి ఉన్న చెట్లు ముళ్ళ పొదల సమాచారాన్ని గ్రామ యువకులు సర్పంచ్ పసుల మల్లేష్ కు వివరించారు.వెంటనే సర్పంచ్ స్పందించి వాన బీభత్సానికి రోడ్డుకు అడ్డుగా పడి ఉన్న చెట్లను బుధవారం తొలగించారు.ఈ కార్యక్రమంలో నాయకులు అంజన్ రెడ్డి,శ్రీను, యాదగిరి, నరసింహ, శివరామకృష్ణ, పవన్ మరియు గ్రామ యువకులు తదితరులున్నారు.

## చెవెళ్లలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ

– కొత్త ఓటర్ల నమోదు.. తప్పుల సవరణకు ఏర్పాట్లు



**చేవెళ్ల, మే 27 (ప్రజా జ్యోతి):** రంగారెడ్డి జిల్లా 53-చెవెళ్ల నియోజకవర్గ పరిధిలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని ఎన్నికల అధికారులు చేపట్టారు. ఓటర్ల జాబితాలో ఉన్న తప్పులను సరిదిద్దడంతో పాటు కొత్త ఓటర్ల నమోదు, మరణించిన వారి పేర్ల తొలగింపు, ఇతర ప్రాంతాలకు మారిన వారి వివరాల మార్పులు చేపడుతున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక సిబ్బందిని నియమించి ప్రక్రియను వేగవంతం చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రజలు తమ ఓటరు వివరాలను పరిశీలించి అవసరమైన మార్పులు చేయించుకోవాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని కోరారు. ప్రజలకు సహాయం అందించేందుకు ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈఆర్‌వో- పాండు,చెవెళ్లతో పాటు శంకర్పల్లి మండల్ సునీత, శంకర్పల్లి మున్సిపాలిటీ, మహేందర్, చేవెళ్ల మండల్ నర్సింలు, చేవెళ్ల మున్సిపాలిటీ రాధా, మొయినాబాద్ మండల్ ఎల్లయ్య, మొయినాబాద్ మున్సిపాలిటీ నరేందర్, షాబాద్ మండల్ నరేష్, నవాబ్‌పేట్ మండలం జ్యోతి అధికారులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములు కావాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## కూకట్‌పల్లిలో దారుణ హత్య... గంటల వ్యవధిలోనే కేసు ఛేదన... నిందితుడి అరెస్ట్

కూకట్‌పల్లి పోలీసుల వేగవంతమైన దర్యాప్తు



**కూకట్‌పల్లి, మే 27 (ప్రజా జ్యోతి) :** కూకట్‌పల్లి పోలీసులు అత్యంత చాకచక్యంగా, వేగంగా ఛేదించి కొద్ది గంటల్లోనే నిందితుడిని అరెస్ట్ చేశారు. సీసీటీవీ ఫుటేజ్, సాంకేతిక ఆధారాలు, ప్రత్యక్ష సాక్షుల సమాచారంతో పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకొని కేసును త్వరితగతిన పరిష్కరించారు. వివరాల్లోకి వెళితే.. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన జంషెద్ అహ్మద్ ప్రస్తుతం కూకట్‌పల్లి రాజీవ్ గాంధీ నగర్‌లో నివాసం ఉంటూ ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. అతడు తనతో కలిసి ఉంటున్న బీహార్ రాష్ట్రానికి చెందిన ముకేష్ కుమార్ ఝూతో కలిసి ట్రాన్స్‌ఫార్మర్ తయారీ కంపెనీలో పనిచేస్తున్నాడు. మంగళవారం రాత్రి ప్రశాంత్ నగర్‌లో ఇద్దరూ కలిసి మద్యం సేవిస్తున్న సమయంలో డబ్బుల లావాదేవీల విషయంలో తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. మాటామాటా పెరిగి ఘర్షణకు దారితీయడంతో ఆగ్రహానికి లోనైన జంషెద్ అహ్మద్ అక్కడే ఉన్న కిచెన్ కత్తిని తీసుకొని ముకేష్ కుమార్ ఝూ ఛాతిలో పొడిచాడు. తీవ్ర రక్తస్రావంతో ముకేష్ అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందాడు. సమాచారం అందుకున్న వెంటనే కూకట్‌పల్లి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని ఆధారాలు సేకరించారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సంఘటనా స్థల పరిసర ప్రాంతాల సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించడం, ప్రత్యక్ష సాక్షులను విచారించడం, సాంకేతిక ఆధారాలను సేకరించడం ద్వారా నిందితుడి ప్రమేయాన్ని నిర్ధారించారు. తదుపరి ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపిన పోలీసులు వేగంగా గాలింపు చర్యలు చేపట్టి నిందితుడు జంషెద్ అహ్మద్‌ను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో అతడు నేరాన్ని ఒప్పుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. అనంతరం నిందితుడిని అరెస్ట్ చేసి న్యాయస్థానంలో రిమాండ్ నిమిత్తం హాజరు పరుస్తున్నారు.

## వరి కొయ్యలను కాల్చడం వల్ల అపారమైన నష్టాలు

-----వ్యవసాయ అధికారి ప్రవీణ

**శామీర్ పేట్, మే 27,(ప్రజాజ్యోతి):** రైతులు వరి పంటను కోసిన అనంతరం వరి కొయ్యల అవశేషాలు కాల్చడం ద్వారా అపారమైన నష్టాలు ఉంటాయని మూడుచింతలపల్లి మండల వ్యవసాయ అధికారి ప్రవీణ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వరి పంట, మొక్కజొన్న, పత్తి పంట కోత అనంతరం మిగిలిన అవశేషాలు కాల్చడం వలన గాలి కాలుష్యం అవుతుందని, భూసారం తగ్గుతుందనన్నారు. నేలలోని సేంద్రియ పదార్థాలు పంటకు అవసరమయ్యే సూక్ష్మజీవులు నశించి భూసారం తగ్గుతుందని వెల్లడించారు. పంట కొయ్యలు కాల్చకుండా భూమిలోనే కలియ దున్నడం వల్ల పంటకు సేంద్రియ ఎరువుగా ఉపయోగపడుతుందన్నారు.

## బోయిన్‌పల్లి మార్కెట్ -- అంబేద్కర్ నగర్ రోడ్ ట్రాఫిక్ సమస్యపై ఎమ్మెల్యే శ్రీగణేష్ తక్షణ చర్యలు

.అత్యవసర సేవలకు ఆటంకం కలగొద్దు : అధికారులకు ఆదేశాలు




**బోయిన్‌పల్లి, మే 27 (ప్రజా జ్యోతి):** బోయిన్‌పల్లి మార్కెట్ నుండి అంబేద్కర్ నగర్ రహదారిలో కూరగాయల దుకాణాల కారణంగా రోజూ తీవ్ర ట్రాఫిక్ సమస్యలు ఏర్పడి, అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్‌లు కూడా



బస్తీలోకి వెళ్లలేని పరిస్థితి నెలకొన్నదని స్థానికులు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే శ్రీగణేష్ బుధవారం ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీస్ అధికారులతో కలిసి సంఘటనా స్థలాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. బస్తీ వాసులు, దుకాణదారులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దుకాణదారులు క్రమపద్ధతిలో వ్యాపారాలు నిర్వహించాలని, రహదారిపై ట్రాఫిక్‌కు ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలని సూచించారు. అదేవిధంగా పోలీస్ అధికారులకు వెంటనే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, బస్తీ వాసులు మరియు వ్యాపారులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలని ఆదేశించారు. ముఖ్యంగా అత్యవసర సేవలు, అంబులెన్స్‌ల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల ప్రాణాల కంటే మరేదీ ముఖ్యమికాదని, అంబులెన్స్‌లు నిరాటంకంగా వెళ్లేలా చూడటం తమ ప్రథమ బాధ్యత అని ఎమ్మెల్యే శ్రీగణేష్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు, సీఐలు తిరుపతి రాజు, శ్రీధర్ నాయక్, బస్తీ వాసులు, దుకాణదారులు పాల్గొన్నారు.

## ఎల్‌బీనగర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన డీసీపీ అనురాధ ఐపీఎస్



**ఎల్బీనగర్ ,(ప్రజా జ్యోతి) ప్రతినిధి:** బుధవారం ఉదయం ఎల్‌బీనగర్ జోన్ డీసీపీ అనురాధ ఎల్‌బీనగర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల సిబ్బందితో సమావేశమై, ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన సూచనలు చేశారు. అందరికీ అందుబాటులో ఉండే విధంగా సత్వర సేవలు అందించాలని ఈ సందర్భంగా సిబ్బందికి సూచన చేశారు ఈ కార్యక్రమంలో ఏసీబీ కృష్ణయ్య డి.ఎస్.పి సిఐ ఎస్ఐ లు పాల్గొన్నారు

## హస్తినాపురంలో సర్ అంశంపై బీజేపీ ముఖ్య నాయకుల సమావేశం

హస్తినాపురం డివిజన్ అధ్యక్షులు ఎరుకల మల్లేష్ గౌడ్



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్‌లో బీజేపీ అధ్యక్షుడు ఎరుకల మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో సర్ అంశంపై ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కో-కన్వీనర్ ప్రదీప్, జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్పాల్ గౌడ్ తదితరులు హాజరై పార్టీ బలోపేతం, బూత్ స్థాయిలో సమన్వయం, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలపై దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు రాష్ట్ర, జిల్లా, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మైనంపల్లి హనుమంతరావు మార్గదర్శకత్వంలో తోట లక్ష్మీకాంత్ రెడ్డి ప్రజా సమస్యలపై విస్తృత పాదయాత్ర

లక్ష్మీనగర్ -- ఇందిరానగర్ కాలనీల్లో ప్రజల సమస్యలు తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు





**అల్వాల్, మే 27 (ప్రజా జ్యోతి):** ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని, ప్రజలతో నేరుగా మమేకమై వారి ఇబ్బందులను తెలుసుకుని పరిష్కారం దిశగా కృషి చేయడమే పార్టీ సిద్ధాంతమని అల్వాల్ కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు మల్కాజిగిరి కాంగ్రెస్ ఇన్‌చార్జ్ తోట లక్ష్మీకాంత్ రెడ్డి అల్వాల్ పరిధిలోని లక్ష్మీనగర్ కాలనీ మరియు ఇందిరానగర్ కాలనీల్లో విస్తృత పాదయాత్ర నిర్వహించి ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. పాదయాత్ర సందర్భంగా తోట లక్ష్మీకాంత్ రెడ్డి కాలనీల్లోని ప్రతి వీధిని సందర్శిస్తూ స్థానిక ప్రజలతో మమేకమయ్యారు. ఇంటింటికీ వెళ్లి మహిళలు, వృద్ధులు, యువకులు ఎదుర్కొంటున్న సమస్యలను ఓపికగా విని నమోదు చేసుకున్నారు. ముఖ్యంగా తాగునీటి కొరత, డ్రైనేజీ వ్యవస్థ దెబ్బతినడం, రోడ్ల దుస్థితి, వీధి దీపాల సమస్యలు, పారిశుద్ధ్య లోపాలు, దోమల బెడద వంటి పలు సమస్యలను స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. కొన్ని ప్రాంతాల్లో నెలల తరబడి డ్రైనేజీ నీరు రోడ్లపై నిల్వ ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలం ప్రారంభమైతే పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని, చిన్నపిల్లలు మరియు వృద్ధులు అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని తెలిపారు. అలాగే తాగునీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతో మహిళలు దూర ప్రాంతాల నుంచి నీటిని తెచ్చుకోవాల్సి వస్తోందని స్థానిక మహిళలు వాపోయారు.

రోడ్లు పూర్తిగా దెబ్బతినడంతో ప్రయాణాలు కష్టంగా మారాయనరాత్రి వేళల్లో వీధి దీపాలు పనిచేయకపోవడంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని యువకులు పేర్కొన్నారు. పారిశుద్ధ్య సమస్యల కారణంగా దోమలు అధికమై డెంగ్యూ, వైరల్ జ్వరాల భయం నెలకొంటోందని కాలనీ వాసులు తెలిపారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విన్న తోట లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని స్పష్టం చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కాలనీల అభివృద్ధి కోసం ప్రజలతో కలిసి నిరంతరం పోరాడుతామని పేర్కొన్నారు. మైనంపల్లి హనుమంతరావు సూచనల మేరకు ప్రజలకు అందుబాటులో ఉండటం, వారి సమస్యలను నేరుగా తెలుసుకోవడం కాంగ్రెస్ పార్టీ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ప్రజల కోసం పనిచేసే నాయకత్వమే కాంగ్రెస్ ప్రత్యేకత అని, అభివృద్ధి మరియు ప్రజా సంక్షేమమే తమ ధ్యేయమని ఆయన పేర్కొన్నారు.

పాదయాత్రలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, మహిళా ప్రతినిధులు మరియు కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ఈ కార్యక్రమానికి స్థానికుల నుంచి విశేష స్పందన లభించింది.

ఈ కార్యక్రమంలో కేబుల్ కృష్ణ, నాగేశ్వరరావు, కృష్ణ గౌడ్, డివిజన్ ప్రెసిడెంట్ సంజీవ్ గౌడ్, కిరణ్, దేవేందర్, సంజీవ్, భాస్కర్, మల్లెల శివ, అశోక్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, భవిత, వీనస్ మేరీ, లక్ష్మి, మక్కా జోసెఫ్, బాల్ వీర్, సాయి, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్ మిలిటరీ సబ్ ఏరియా కార్మికులకు జీతాలు చెల్లించడంలో కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం

. ఏప్రిల్ నెల వేతనాలు ఇప్పటికీ అందలేదని కార్మికుల ఆందోళన

. కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి : ఏఐటీయూసీ నేత ఎం. నర్సింహా



**బోయిన్ పల్లి, మే 27 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని మిలిటరీ సబ్ ఏరియాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఏప్రిల్ నెల జీతాలు ఇప్పటికీ అందకపోవడం తీవ్ర నిర్లక్ష్యమని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం. నర్సింహా విమర్శించారు. సంబంధిత కాంట్రాక్టర్‌పై కంటోన్మెంట్ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సబ్ ఏరియా కాంట్రాక్ట్ కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలని కోరుతూ సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో బుధవారం బోర్డు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, సీఈఓకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎం. నర్సింహా మాట్లాడుతూ, కాంట్రాక్ట్ లేబర్ చట్టం ప్రకారం ప్రతి నెలా ఏడవ తేదీ లోపు కార్మికులకు వేతనాలు చెల్లించాల్సి ఉన్నప్పటికీ, "సింగ్ సొల్యూషన్" అనే కాంట్రాక్ట్ సంస్థ తరచూ ఆలస్యంగా జీతాలు చెల్లిస్తోందన్నారు. ఏప్రిల్ నెల జీతాలు ఇప్పటికీ ఇవ్వకపోవడం కార్మికుల పట్ల నిర్లక్ష్య ధోరణికి నిదర్శనమని అన్నారు. సంస్థ పేరు మార్పు ప్రక్రియ కారణంగా జీతాలు నిలిపివేశామని కాంట్రాక్టర్ చెబుతుండటం చట్టవిరుద్ధమని, వ్యక్తిగత పరిపాలనా కారణాలతో కార్మికుల వేతనాలు నిలిపివేయడం అన్యాయమని మండిపడ్డారు. కాంట్రాక్టర్ల ద్వారా కార్మికుల పీఎఫ్ చెల్లింపులు కూడా సక్రమంగా జరగడం లేదని, ప్రధాన యజమానిగా ఉన్న కంటోన్మెంట్ బోర్డు సీఈఓ దీనిపై వెంటనే స్పందించి సంబంధిత కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు. ప్రతి నెలా కార్మికులకు ఏడవ తేదీలోపు జీతాలు అందేలా ఆదేశాలు జారీ చేయాలని, లేకపోతే లేబర్ కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా కార్మికులు బోర్డు కార్యాలయం ఎదుట నినాదాలు చేస్తూ తమ నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు సబ్ ఏరియాల్లో పనిచేస్తున్న పలువురు కార్మికులు పాల్గొన్నారు.

# సత్యసాయి కాలనీలో "మీ సురక్ష" అవగాహన కార్యక్రమం

- ప్రజల భద్రతే లక్ష్యంగా అల్వాల్ పోలీసుల ప్రత్యేక చైతన్య సదస్సు



**అల్వాల్, మే 27: (ప్రజా జ్యోతి):** ప్రజల భద్రత, నేరాల నియంత్రణ, సైబర్ మోసాల నివారణ మరియు ట్రాఫిక్ క్రమశిక్షణపై అవగాహన కల్పించే ఉద్దేశంతో అల్వాల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో హస్మత్‌పేట్‌లోని సత్యసాయి కాలనీలో "మీ సురక్ష" కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ ఎస్‌హెచ్‌ఓ ప్రశాంత్ కుమార్ తో పాటు సెక్టార్ ఎస్ఐ చంద్రశేఖర్ పాల్గొని కాలనీ వాసులకు పలు ముఖ్య సూచనలు ఇచ్చారు.

ఈ సందర్భంగా ఎస్ హెచ్ ఓ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ, ప్రతి కాలనీ నివాసి తమ పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న పొరుగువారు, సీనియర్ సిటిజన్లు, ఇంటి పనివారు, వాచ్‌మెన్‌లు, డ్రైవర్లు, కిరాయిదారులు మరియు ఇతర సహాయక సిబ్బంది వివరాలను "మీ సురక్ష" యాప్ ద్వారా నమోదు చేయాలని సూచించారు. ఇలా వివరాలు సేకరించడం వల్ల అనుమానాస్పద సంఘటనలు, నేర కార్యకలాపాలను ముందుగానే గుర్తించి అరికట్టేందుకు పోలీసులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా త్వరితగతిన విచారణ జరిపి నిందితులను గుర్తించడంలో ఈ సమాచారం కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు.

సమాజ భద్రతను మరింత బలోపేతం చేయడంలో ప్రజల భాగస్వామ్యం చాలా అవసరమని అధికారులు పేర్కొన్నారు. ప్రతి పౌరుడు పోలీసులకు సహకరించి సమగ్ర సమాచారం అందిస్తే కాలనీల్లో శాంతిభద్రతలు మెరుగుపడటమే కాకుండా నేరాల నివారణ కూడా సులభమవుతుందని తెలిపారు.

కార్యక్రమంలో భాగంగా సైబర్ నేరాలపై ప్రత్యేక అవగాహన కల్పించారు. ప్రస్తుతం పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాలు, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్స్, ఓటీపీ మోసాలు, ఫేక్ కస్టమర్ కేర్ కాల్స్, సోషల్ మీడియా హ్యాకింగ్‌లు, యూపీఐ మోసాలు మరియు అనుమానాస్పద లింకలేదా ఏపీకే ఫైళ్ల ద్వారా జరిగే మోసాలపై ప్రజలను అప్రమత్తం చేశారు. తెలియని వ్యక్తులతో ఓటీపీలు, బ్యాంక్ ఖాతా వివరాలు, పాస్‌వర్డ్లు లేదా వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దని సూచించారు. ఎలాంటి సైబర్ మోసాలు జరిగిన వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 లేదా నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలని కోరారు. అదేవిధంగా గృహ చోరీలు, దొంగతనాలు మరియు కాలనీల్లో అనుమానాస్పద కదలికల నివారణపై కూడా సూచనలు చేశారు. ప్రతి ఇంటిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటిని నిరంతరం పనిచేసేలా చూసుకోవాలని తెలిపారు. ఇంటి పనివారు, కిరాయిదారులు మరియు ఇతర సిబ్బందిని తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని సూచించారు. ప్రయాణాలకు వెళ్లేటప్పుడు ఇళ్లను భద్రంగా లాక్ చేయడం, విలువైన వస్తువులను నిర్లక్ష్యంగా వదిలివేయకపోవడం మరియు అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

ట్రాఫిక్ భద్రతపై కూడా ప్రజలకు అవగాహన కల్పించారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగాన్ని నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించవద్దని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. ముఖ్యంగా తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

సత్యసాయి కాలనీ వాసులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని పోలీసు శాఖ చేపడుతున్న కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాలను అభినందించారు. ప్రజల భద్రత కోసం అల్వాల్ పోలీసులు చేపడుతున్న చర్యలు ప్రశంసనీయమని కాలనీ వాసులు పేర్కొన్నారు. కార్యక్రమం మొత్తం ప్రజల్లో భద్రతా చైతన్యాన్ని పెంపొందించేలా సాగింది.

## భారత్ సేవా విభూషణ్ అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం

. మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ అభినందనలు





**బోయిన్ పల్లి, మే 27 (ప్రజా జ్యోతి):** జీసీఎస్ వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన "భారత్ సేవా విభూషణ్ అవార్డు -- 2026" కార్యక్రమంలో బోయిన్ పల్లి డివిజన్‌కు చెందిన తెలంగాణ ఉద్యమకారులు శ్రీశైలం చారి, జనగాని రాజు గౌడ్, వాసు యాదవ్‌లకు రవీంద్రభారతిలో జ్ఞాపిక అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ అవార్డు గ్రహీతలను ఘనంగా శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామాజిక సేవ, విద్య, ఆరోగ్య రంగాల్లో నిరంతరం సేవలందిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్న వారిని గౌరవించడం ఆనందంగా ఉందన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా మరెందరికో స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షిస్తూ అవార్డు గ్రహీతలను అభినందించారు. సమాజ సేవలో అంకితభావంతో ముందుకు సాగుతున్న వ్యక్తులను ప్రోత్సహించడం ద్వారా యువతలో సేవా స్ఫూర్తి పెంపొందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మట్టి శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, పోచయ్య, చంద్రం గౌడ్, యాదగిరి, మధు గౌడ్, మోహన్, ఉదయ్ మేకల తదితరులు పాల్గొన్నారు

# కాళ్ల కడెల కోసం కర్కశ హత్య

- మహిళ గొంతుకోసి.. కాళ్లు నరికి వెండి అపహరణ
- చేవెళ్ల శివారులో దారుణం.. నిందితుల కోసం నాలుగు ప్రత్యేక బృందాలు

**చేవెళ్ల, మే 27 (ప్రజా జ్యోతి):** వెండి కాళ్ల కడెల కోసం ఓ మహిళను అత్యంత దారుణంగా హత్య చేసిన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో కలకలం రేపింది. ఈర్లపల్లి గ్రామ శివారులోని చేవెళ్ల--శంకర్‌పల్లి రహదారిపై బుధవారం మహిళ మృతదేహం లభ్యమవడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. పోలీసుల వివరాల ప్రకారం.. ధర్మసాగర్ గ్రామానికి చెందిన ఎరుకలి మైసమ్మ(48) మంగళవారం సాయంత్రం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. బుధవారం ఉదయం ఈర్లపల్లి శివారులో ఆమె మృతదేహం కనిపించింది. ఆమె కుమారుడు సురేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. గుర్తు తెలియని దుండగులు మైసమ్మను నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి గొంతుకోసి హత్య చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అనంతరం ఆమె ధరించిన సుమారు 50 తులాల వెండి కాళ్ల కడెల కోసం కాళ్లను మడమల వరకు నరికి అపహరించినట్లు భావిస్తున్నారు. ఘటన తీరుతో స్థానికుల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి.





**ఘటన స్థలాన్ని పరిశీలించిన డీసీపీ, ఏసీపీ**

ఘటన స్థలాన్ని చేవెళ్ల డీసీపీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్, చేవెళ్ల ఏసీపీ బి.కిషన్ సందర్శించి పరిశీలించారు. క్లూస్ టీమ్, ఫింగర్‌ప్రింట్ నిపుణులు, డాగ్ స్క్వాడ్ సహాయంతో ఆధారాలు సేకరించారు. ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ కమిషనర్ తరుణ్ జోషి ఐపీఎస్ నిందితులను గుర్తించి అరెస్ట్ చేసేందుకు నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

# సెంటరింగ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటాం

నేరెడ్‌మెట్‌లో గ్రేటర్ హైదరాబాద్ సెంటరింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ధర్నాలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హామీ

**అల్వాల్, మే 27: జెట్ న్యూస్ :** నిర్మాణ రంగానికి వెన్నెముకలైన సెంటరింగ్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నేడు నేరెడ్‌మెట్‌లో గ్రేటర్ హైదరాబాద్ సెంటరింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సెంటరింగ్ కార్మికులు నిర్మాణ రంగానికి కీలకమైన శక్తి అని, వారి కష్టంతోనే పెద్ద పెద్ద భవనాలు, ప్రాజెక్టులు రూపుదిద్దుకుంటాయని అన్నారు. అయితే అంతటి కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్న కార్మికులకు తగిన రక్షణ, గుర్తింపు, సంక్షేమం అందకపోవడం దురదృష్టకరమని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం నిర్మాణ సామగ్రి ధరలు భారీగా పెరుగుతుండటంతో పాటు కార్మికులకు సరైన వేతనాలు అందకపోవడం, ప్రమాద భద్రతా సదుపాయాలు లేకపోవడం, కాంట్రాక్టర్లపై ఆర్థిక భారం పెరగడం వంటి సమస్యలు తీవ్ర ప్రభావం చూపుతున్నాయని తెలిపారు.





సెంటరింగ్ పనులకు ప్రభుత్వం తగిన రేట్లు నిర్ణయించి వాటిని కచ్చితంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్మికులకు బీమా, వైద్య సదుపాయాలు, ప్రమాద భద్రత వంటి అంశాలను ప్రభుత్వం అత్యవసరంగా కల్పించాలని కోరారు. కార్మిక సంక్షేమం కోసం ప్రత్యేక పథకాలు తీసుకురావాలని కూడా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

సంఘం ఐక్యంగా ఉంటేనే కార్మికుల హక్కులు సాధ్యమవుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సభ్యులందరూ సంఘం నిర్ణయాలను గౌరవిస్తూ పరస్పర సహకారంతో ముందుకు సాగాలని సూచించారు. సభ్యత్వ నమోదు నుంచి సంక్షేమ కార్యక్రమాల వరకు ప్రతి అంశాన్ని క్రమబద్ధంగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు.

కార్మికుల ప్రయోజనాల కోసం అవసరమైతే పోరాటానికి కూడా వెనుకాడకూడదని, వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. సెంటరింగ్ కార్మికుల గౌరవం, భద్రత, జీవనోపాధి కోసం అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బద్ధం పరశురామ్ రెడ్డి, జీూజ వెంకన్న, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# స్టెరాయిడ్ వాడకాల పట్ల జాగ్రత వహించాలి

- మెడినోవా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు

**మేడ్చల్, మే 27 (ప్రజాజ్యోతి):** హైదరాబాద్ కు చెందిన 44 ఏళ్ల ఉమేష్ సింగ్ గత కొన్ని సంవత్సరములుగా నడవడం, కూర్చోవడం, సాధారణ పనులు చేయడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రోగికి తీవ్రమైన నడుము,తుంటి భాగానికి చెందిన జాయింట్ల నొప్పులు తీవ్రమైనట్లు కుటుంభ సభ్యులు తెలిపారు.ఈ నేపధ్యంలో సదరు రోగిని కుటుంభ సభ్యులు మేడ్చల్ పట్టణంలోని మెడిసిటీ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ కు చెందిన మెడినోవా సూపర్ స్పెషాలిటి హాస్పిటల్ లోని వైద్యులను సంప్రదించారు.రోగిన పరిశీలించిన ఆర్థోపెడిక్, జాయింట్ రీప్లేస్ మెంట్ వైద్య నిపుణులు డా. కార్తిక్ పలు వైద్య పరీక్షలు నిర్వహించి స్కానింగ్ లో తుంటి భాగానికి చెందిన రెండు హిప్ జాయింట్లలలో అవాస్కులర్ నెక్రోసిస్ అనగా రక్త ప్రసరణ తగ్గి ఎముక దెబ్బతినడం జరిగినట్లు నిర్ధారించారు. అనంతరం తుంటి భాగంలో దెబ్బ తిన్న రెండు హిప్ జాయింట్లలో పూర్తిగా దెబ్బ తిన్న ఎడమ హిప్ జాయింట్ భాగాన్ని తొలగించి ప్రత్యేకమైన ఇంప్లాంట్ ను వైద్య నిపుణులు అమర్చారు. ఇలా ఎడమ హిప్ టోటల్ రీప్లేస్‌మెంట్ శస్త్రచికిత్సను అత్యాధునిక పద్ధతిలో నిర్వహించడంతో విజయవంతమైందని, ఆపరేషన్ అనంతరం రోగికి ఐసీయూ పర్యవేక్షణ, నొప్పి నియంత్రణ చికిత్స, ఫిజియోథెరపీ, ప్రత్యేక పోషకాహార సంరక్షణ అందించారు. వైద్యుల పర్యవేక్షణలో రోగి ఆరోగ్యం రోజురోజుకూ మెరుగుపడగా, తిరిగి నడిచే స్థితికి చేరుకొని సాధారణ జీవనాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు. స్టెరాయిడ్స్ వినియోగాన్ని తగిన జాగ్రత్తలతో అవసరమైన మోతాదులో మాత్రమే వాడాలని వైద్యులు సూచించారు.ఇలాంటి ఇబ్బందులు ఏర్పడినపుడు తగిన రీతిలో మంచి వైద్య నిపుణులను సంప్రదించి సరైన వ్యాధి నిర్ధారణ పద్దతులను ఉపయోగిస్తే ఖచ్చితమైన ఫలితాలు వస్తాయని అన్నారు.గత రెండు మూడు సంవత్సరములుగా పడుతున్న ఇబ్బందులకు మంచి చికిత్స అందించడం ద్వారా నయం చేసిన మెడినోవా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులకు రోగి వారి కుటుంభ సభ్యులు ధన్యవాదములు తెలియజేశారు.



# బక్రీద్ పండుగ నేపథ్యంలో సమన్వయ సమావేశం నిర్వహించిన సైబరాబాద్ సీపీ

**శేరిలింగంపల్లి, మే 27 (ప్రజాజ్యోతి):** రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా పండుగను ప్రశాంతంగా, పరిశుభ్రంగా నిర్వహించేందుకు సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్ ఆధ్వర్యంలో సీఎంసీ, రెవెన్యూ, వెటర్నరీ శాఖ అధికారులతో మంగళవారం జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో సీనియర్ పోలీస్ అధికారులు, ఎస్‌హెచ్‌వోలు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.బక్రీద్ పండుగ సందర్భంగా పరిశుభ్రత, ప్రజారోగ్యం, జంతు వ్యర్థాల సక్రమ నిర్వహణపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ఈద్‌గాహ్‌లు, మసీదులు మరియు నివాస ప్రాంతాల వద్ద జంతు వ్యర్థాల సేకరణ కోసం మందమైన నల్ల పాలిథిన్ కవర్లు అందుబాటులో ఉంచడం, వ్యర్థాల తరలింపుకు తగిన వాహనాలను ఏర్పాటు చేయడం వంటి అంశాలపై అధికారులు చర్చించారు. అలాగే రోడ్లు, ప్రజా ప్రదేశాల శుభ్రత కోసం తగినన్ని వాటర్ ట్యాంకర్లు, పారిశుధ్య సిబ్బందిని నియమించడం, అవసరమైన చోట్ల బ్లీచింగ్ పౌడర్ వినియోగించడం ద్వారా దుర్వాసన నివారణతో పాటు పరిశుభ్రతను కాపాడాలని సూచించారు.సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్, ఐపీఎస్ మాట్లాడుతూ... బక్రీద్ పండుగను ప్రజలందరూ ప్రశాంతంగా,సామరస్య వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. పండుగ సందర్భంగా పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని,ఈద్‌గాహ్‌లు, మసీదులు, నివాస ప్రాంతాల వద్ద జంతు వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా అధికారులు సూచించిన విధంగా పాలిథిన్ కవర్లలో సేకరించాలని తెలిపారు. వ్యర్థాల తొలగింపు, రోడ్ల శుభ్రత, పారిశుధ్య నిర్వహణ కోసం సీఎంసీ, రెవెన్యూ, వెటర్నరీ శాఖలు సమన్వయంతో పనిచేయాలని చూసించారు.పండుగ సమయంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారిశుధ్య సిబ్బంది, వాటర్ ట్యాంకర్లు, వ్యర్థాల తరలింపు వాహనాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. అవసరమైన చోట్ల బ్లీచింగ్ పౌడర్ వినియోగించి పరిశుభ్రతను కాపాడాలని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ స్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించి సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తూ సమస్యలు తలెత్తిన వెంటనే స్పందించాలని ఆదేశించారు. ప్రజలు కూడా పోలీసులకు, సంబంధిత శాఖల అధికారులకు సహకరించి పరిశుభ్రత, ప్రజారోగ్యం, సామరస్య వాతావరణాన్ని కాపాడాలని సీపీ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశం లో ఎస్ బి డీసీపీ సుధీంద్ర, క్రైమ్స్ డీసీపీ ముత్యం రెడ్డి, సైబర్ క్రైమ్స్ డీసీపీ సాయి మనోహర్, సీ ఏ ఆర్ హెడ్ క్వార్టర్ డీసీపీ సంజీవ్ ఇతర పోలీసు



# ఘనంగా జిట్టా సునీల్ యాదవ్ జన్మదిన వేడుకలు

శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్, పలువురు నాయకులు

**కూకట్ పల్లి, మే 27 (ప్రజా జ్యోతి) :** కైతలాపూర్ డివిజన్ పరిధిలో ని ప్రగతి నగర్ కమ్యూనిటీ హాల్ లో కూకట్ పల్లి నియోజకవర్గం సీనియర్ నాయకులు జిట్టా సునీల్ యాదవ్ జన్మదిన సందర్భంగా కైతలాపూర్ డివిజన్ లో పలు కాలనీ వాసులు, రాజకీయ ప్రముఖులు, స్నేహితులు మధ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్, మాజీ కార్పొరేటర్లు పగడాల బాబురావు, కోడిచెర్ల మహేందర్, తూము శ్రావణ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు, ఎ బ్లాక్ అధ్యక్షులు పి నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, గుడెప్ నాగారజ్, గాలిబాలాజీ, శేరి సతీష్ రెడ్డి, పుష్ప రెడ్డి, యాదగిరి, తూము మనోజ్ కుమార్, దినేష్, ప్రతాప్ రెడ్డి, రాచమల్ల శేఖర్ గౌడ్, రమేష్, కృష్ణ రాజ్ పుత్, ప్రవీణ్, అసిఫ్, సచిన్ తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## నిరుపేదలకు వరంగా మారిన సీఎంఆర్ఎఫ్

**తలకొండపల్లి,మే 27 (ప్రజాజ్యోతి):** నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిది వరంగా మారిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెల్జాల్ మాజీ ఉప సర్పంచ్ అజీజ్ అన్నారు.రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని మాదాయిపల్లి గ్రామానికి చెందిన ఆయిల్ అనసూయ, భయ్యా సైదమ్మలు ఇరువూరు అనారోగ్యంతో బాధపడుతూ ప్రవేట్ హాస్పిటల్లో చికిత్స పొందారు.ఛికిత్స అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం వెల్జాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఉపసర్పంచ్ అజీజ్ కు హాస్పిటల్ పేపర్లు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ఇరువురికి ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు.బుధవారం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఎమ్మెల్యే సహకారంతో ఆయిల్ అనసూయకు రూ.24,500 అలాగే భయ్యా సైదమ్మకు రూ.16వేలు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు మంజూరయ్యాయి.ఈ సందర్భంగా మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బుధవారం వెల్జాల్ మాజీ ఉపసర్పంచ్ అజీజ్ ,మాదాయిపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు గ్రామ ఉపసర్పంచ్ చిల్కం ఆంజనేయులు,వార్డు సభ్యులు మదిగట్ల యాదయ్య,బయ్య ఇస్తారి,ఆయిల్ శ్రీనివాస్ గౌడ్,టి.భాస్కర్ లతో కలిసి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బి.గౌరయ్య,ఎం.నెహ్రు బాబు,శీలం.శ్రీను,ముదిగొండ పెంటయ్య,బి.చెన్నయ్య,బి.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యం పంపిణీ

**తలకొండపల్లి,మే 27 (ప్రజాజ్యోతి) :** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో పోతుగంటి చంద్రయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న బీజేవైఎం రాష్ట్ర నాయకులు నీలకంఠం పాండు బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు. అనంతరం జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి పిలుపుమేరకు బాధిత కుటుంబానికి చేయూతగా 50కేజీల బియ్యం సహాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పద్మ అనిల్ ముదిరాజ్,బీజేపీ నాయకులు పుట్ట నాగరాజు శేఖర్ గౌడ్,కుమార్,ఈసరి రమేష్,పోతుగంటి కృష్ణ,రమేష్ ఎల్లయ్య తదితరులు ఉన్నారు.



## ఘాన్సియా గూడ,బహాదుర్ గూడలో పెండింగ్‌లో ఉన్న భూముల సమస్యలు పరిష్కారించాలి

----- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

సీఎం క్యాంప్ ఆఫీస్‌లో సీఎం రేవంత్ రెడ్డిని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

భూ సమస్యల పరిష్కారానికి సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు

----రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 27 (ప్రజా జ్యోతి):** ఘాన్సియా గూడ,బహాదుర్ గూడలో పెండింగ్‌లో ఉన్న భూముల సమస్యలు పరిష్కారించాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కోరారు. బుధవారం ముఖ్యమంత్రి క్యాంప్ ఆఫీస్‌లో సీఎం ఎనుముల రేవంత్ రెడ్డిని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని బహదూర్ గూడ,ఘాన్సియా గూడ గ్రామాల్లో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న భూముల సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్యమంత్రికి వినతిపత్రాన్ని సమర్పించారు. ఎమ్మెల్యే విజ్ఞప్తిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ భూ సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు వీలుగా వెంటనే రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు అవసరమైన ఆదేశాలు జారీ చేశారు.రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ఆధ్వర్యంలో ఈ సమస్యను సమగ్రంగా సమీక్షించి, పూర్తి స్థాయిలో పరిష్కరించాలని అధికారులను సూచించారు.తమ ప్రాంత ప్రజల సమస్యపై తక్షణమే స్పందించి, సానుకూల నిర్ణయం తీసుకున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మొక్కజొన్న రైతులకు ప్రభుత్వ నుండి నిధులు విడుదల

**తలకొండపల్లి,మే 27 (ప్రజాజ్యోతి):** మొక్కజొన్న కొనుగులుకు సంబంధించిన నిధులను విడుదల చేసినట్లు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు బుధవారం ప్రకటించారు.రెండు,మూడు రోజుల్లో లక్ష మంది రైతుల ఖాతాల్లో రూ.1,173కోట్లు జమ కానున్నట్లు తెలిపారు.మొక్కజొన్న సేకరణలో రాష్ట్ర ప్రభుత్వం రికార్డు నెలకొల్పిందన్నారు.ఇప్పటికే 14లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను సేకరించినట్లు వెల్లడించారు.తలకొండపల్లి సహకార సంఘం ఆధ్వర్యంలో మార్కెట్ ద్వారా వెల్జాల్ గ్రామంలో ఏప్రిల్ నుంచి మొక్కజొన్న కొనుగోలు చేశారు.కొనుగోలు చేసిన మొక్కజొన్న డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఒక క్వింటాలుకు రూ.2400 చొప్పున కొనుగోలు చేశారు.ఆ రైతులు యొక్క డబ్బులను బుధవారం హైదరాబాదులో వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు,ప్రిన్సిపల్ సెక్రెటరీ సురేంద్రమోహన్,మార్కెట్ డిఎం.రేఖ సమక్షంలో చెక్కులను విడుదల చేశారు. రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలంకు చెందిన వంగల విద్యాసాగర్ రెడ్డికి రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతగా రూ.1172 కోట్ల 94 లక్షల రూపాయల చెక్కును రైతులకు అందజేశారు.దీనితో రైతులకు ఒక క్వింటల్ దగ్గర రూ.600 నుంచి రూ.700 లబ్ధి పొందుతున్నారని మంత్రి తెలిపారు.ప్రజా ప్రభుత్వంలో రైతులకు పెద్దపీట వేసామని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో మహబూబ్నగర్ డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి,సీఈవో ప్రతాపరెడ్డి,తలకొండపల్లి మండల చంద్రదాన గ్రామానికి చెందిన బండేల సంధ్య సుధాకర్ రెడ్డి,మాదాపల్లి గ్రామానికి చెందిన బయ్య శాంతయ్య,శీలం శీను,భయ్యా లక్ష్మయ్ రైతులు తదితరులున్నారు.



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com